

2లో

సాగునీటి ప్రాజెక్టులను

సమర్థవంతంగా అమలు చేయాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహస్షమీకృత కలెక్టరేట్‌లో సమన్వయ కమిటీ భేటీ.. రైతులకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా చర్యలు



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 06, ఆగస్టు 2026 16 పేజీలు



అధికార పార్టీలో బాహాబాహీ..!

2లో

గోదావరిఖని, ప్రభాతవార్త : రామగుండం అధికార పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమైనట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. కొంతకాలంగా స్థానిక నాయకుల మధ్య నెలకొన్న విభేదాలను సర్దుబాటు చేసి పార్టీని ఏకతాటిపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో బసంత్‌నగర్ సమీపంలోని బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఓ కార్పొరేషన్ నేత ఆధ్వర్యంలో నిర్వహించిన అనధికారిక సమావేశం అనూహ్యంగా ఉద్రిక్త పరిస్థితులకు దారితీసినట్లు సమాచారం.పార్టీకి చెందిన కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరైన ఈ సమావేశంలో మొదట నాయకుల మధ్య అభిప్రాయ భేదాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే కొద్ది సేపటికే మాటామాటా పెరిగి, ఓ కార్పొరేటర్, మాజీ విద్యార్థి సంఘం నాయకుడి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. వాగ్వాదం క్రమంగా తీవ్రరూపం దాల్చి పరస్పరం తోసుకోవడం, తోపులాట వరకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది.

- విభేదాల నివారణ సమావేశమే వివాదానికి వేదిక..!
- ఆలయ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం
- కార్పొరేటర్, మాజీ విద్యార్థి సంఘం నేత మధ్య ఘర్షణ
- తోపులాట వరకు వెళ్లినట్లు ప్రచారం
- జోక్యం చేసుకున్న నాయకులు.. సద్దుమణిగిన వివాదం
- అధికార పార్టీలో మళ్లీ బయటపడిన అంతర్గత విభేదాలు


అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 30వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు
శ్రీ కనకదుర్గ
కంటి హాస్పిటల్
లేజర్ & ఫాకో సెంటర్
మా ప్రత్యేకతలు:
ప్రతి రోజు జపాన్ కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు చేయబడును,
ప్రతి రోజు కంటి ఆపరేషన్లు అత్యాధునిక ఫాకో పద్ధతి ద్వారా చేయబడును
రైటాటి లోన్ మీటర్ ద్వారా గ్లూకోమా జబ్బుకు స్క్రీనింగ్ చేయబడును,
యాగ్ లేజర్ పౌకర్యం (YAG LASER), మరియు కెరటోమిట్రీ, కంటి స్కానింగ్ పౌకర్యం కలదు
సెల్: 9701198658, 9959962270
Dr. Kathi Muralikrishna
Phaco Surgeon
MRI (RMD) స్కానింగ్ సెంటర్ ప్రక్కన, కరీంనగర్ రోడ్, సిరిసిల్ల.
ప్రతి రోజు ఉ: 9గం: నుండి సా: 6గం: వరకు, ప్రతి ఆదివారం సెలవు

రైతాంగం, చిరు వ్యాపారులు

ఆర్థిక అభివృద్ధి మా ద్వేయం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రైతాంగం, చిరు వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి రుణాలు అందజేస్తామని సారధి ఫైనాన్స్ సి ఈ ఓ వివేక్ బన్సల్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సారధి ఫైనాన్స్ 100 వ శాఖను ప్రారంభించారు .

2లో




అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 30వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు
అందుబాటులో ఉన్న సేవలు
ప్రసూతి, గర్భకోశ వ్యాధులు
నివారణ వైద్యం, సంతానలేమి,
సంతానసాఫల్య సలహాలు
కుటుంబ నియంత్రణ సలహాలు
ఆపరేషన్‌లు సాధారణ శస్త్ర చికిత్సలు,
ల్యాపరోస్కోపిక్ ఎక్స్‌రే,
ఈసీజీ రక్త పరీక్షల
కేంద్రం స్కానింగ్
డా॥ ఎన్. శ్రీవాణి
M.B.B.S, D.G.O, Obsterician & Gynaecologist
ప్రసూతి, స్త్రీ వ్యాధి నిపుణులు రి.నె : 20012
డా॥ ఎన్. వి. రమణరావు
M.B.B.S, (Ortho)Orthopaedic Surgeon
కీళ్లు,ఎముకలు, నరములు మరియు పోలియో వ్యాధి నిపుణులు, రి.నె. 20160
వాణి నర్సింగ్ హోమ్
సెల్ : 6309882993, ఫోన్ : 08723 - 232993 అనంతనగర్, సిరిసిల్ల - 505301.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎలాంటి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. 2లో




అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 30వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు
చెపూరి నాగరాజు
ప్రెసిండెంట్ ,సెల్ : 9440070971
చీటీ నారాయణరావు
జనరల్ సెక్రటరి సెల్ : 9440070971
బుస్సా శ్రీనివాస్
ట్రెజరర్, సెల్ : 9440070971
రాజన్న సిరిసిల్ల జిల్లా
పార బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్
సిరిసిల్ల - 505 301, తెలంగాణ రాష్ట్రం

రోడ్డు ప్రమాదాల నివారణే
లక్ష్యంగా కట్టుదిట్టమైన చర్యలు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
అధికారులతో సమన్వయ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రవాణా శాఖ (ఆర్టీఏ), లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలీస్ కమిషనర్, ఇసుక, బొగ్గు, యాష్ తదితర లోడ్లు తరలించే వాహనాలు తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లు కప్పి ప్రయాణించాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని వాహన యజమానులు, డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులు, ప్రయాణికులను ఆటోలు, ఇతర రవాణా వాహనాల్లో పరిమితికి మించి ఎక్కించరాదని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించక పోవడం, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ల డ్రైవింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ లపై



ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం అందించే రహవీర్ పథకం, ప్రమాదం జరిగిన మొదటి గంట గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ, రవాణా శాఖతో పాటు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, మంచిర్యాల డీటీఓ గోపీకృష్ణ, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనన్, మంచిర్యాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులను
సమర్థవంతంగా అమలు చేయాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షమీకృత కలెక్టరేట్‌లో సమన్వయ కమిటీ భేటీ.. రైతులకు గరిష్ఠ ప్రయోజనం చేకూరేలా చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సాగునీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేసి రైతులకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతి చుక్క నీటితో అధిక పంట లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకాన్ని అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ప్రతి రైతుకు సమానంగా సాగునీరు అందించడం, నీటి వనరుల సుస్థిర వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నీటిపారుదల శాఖ కమాండ్ ఏరియాల గుర్తింపు, కాలువల ఆధునికీకరణ, నీటి నియంత్రణ వ్యవస్థల ఏర్పాటును నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిర్మాణ పనుల్లో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత సాగునీటి నిర్వహణను వాటర్ యూజర్ సొసైటీలకు అప్పగించాలన్నారు. మహిళలు, వెనుకబడిన వర్గాల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ నిధుల వినియోగాన్ని పారదర్శకంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాలిందిని, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి మాల, మంథని ఆర్డీఓ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో బాహాబాహీ..!

విభేదాల నివారణ సమావేశమే వివాదానికి వేదిక..!
ఆలయ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం
కార్పొరేటర్, మాజీ విద్యార్థి సంఘం నేత మధ్య ఘర్షణ
తోపులాట వరకు వెళ్లినట్లు ప్రచారం
జోక్యం చేసుకున్న నాయకులు.. సద్దుమణిగిన వివాదం
అధికార పార్టీలో మళ్లీ బయటపడిన అంతర్గత విభేదాలు

గోదావరిఖని, ప్రభాతవార్త : రామగుండం అధికార పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమైనట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. కొంతకాలంగా స్థానిక నాయకుల మధ్య నెలకొన్న విభేదాలను సర్దుబాటు చేసి పార్టీని ఏకతాటిపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో బసంత్‌నగర్ సమీపంలోని బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఓ కార్పొరేషన్ నేత ఆధ్వర్యంలో నిర్వహించిన అనధికారిక సమావేశం అనూహ్యంగా ఉద్రిక్త పరిస్థితులకు దారితీసినట్లు సమాచారం.పార్టీకి చెందిన కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరైన ఈ సమావేశంలో మొదట నాయకుల మధ్య అభిప్రాయ భేదాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే కొద్ది సేపటికే మాటామాటా పెరిగి, ఓ కార్పొరేటర్, మాజీ విద్యార్థి సంఘం నాయకుడి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. వాగ్వాదం క్రమంగా తీవ్రరూపం దాల్చి పరస్పరం తోసుకోవడం, తోపులాట వరకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. సమావేశంలో ఉన్న పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను విడదీయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు తెలిసింది. దీంతో మరింత పెద్ద వివాదం తప్పిందని స్థానిక నాయకులు చెబుతున్నారు. అనంతరం సమావేశాన్ని తొందరగా ముగించినట్లు సమాచారం.

సయోధ్యకే సమావేశం... కానీ విభేదాలే బహిర్గతం

పార్టీలో పెరుగుతున్న అసంతృప్తి, స్థానిక స్థాయిలో నాయకుల మధ్య సమన్వయం లోపించడం, ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలపై చర్చించి అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అయితే అదే సమావేశంలో విభేదాలు బహిరంగంగా బయటపడటం పార్టీ శ్రేణులను ఆశ్చర్యానికి గురిచేసింది.

వర్గపోరుపై జోరుగా చర్చ

రామగుండం నియోజకవర్గంలో కొంతకాలంగా అధికార పార్టీలో వర్గపోరు కొనసాగుతోందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. స్థానిక నాయకుల మధ్య ఆధిపత్య పోరు, నిర్ణయాల్లో ప్రాధాన్యత, పదవుల పంపకాల అంశాలపై అసంతృప్తి పెరిగినట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఆలయ సమావేశంలో జరిగిన ఘటన ఈ విభేదాలకు అద్దం పట్టిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అధిష్ఠానం దృష్టికి వెళ్లే అవకాశాలు

ఈ ఘటనపై పార్టీ ఉన్నత నాయకత్వానికి ఇప్పటికే సమాచారం చేరినట్లు ప్రచారం జరుగుతోంది. స్థానికంగా నెలకొన్న విభేదాలు మరింత ముదరకుండా ఉండేందుకు అధిష్ఠానం జోక్యం చేసుకుని ఇరువర్గాలను సమన్వయం చేసే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల పలు ప్రాంతాల్లో అంతర్గత విభేదాలు బయటపడుతున్న నేపథ్యంలో రామగుండం ఘటనకు పార్టీ పెద్దలు ఎంత ప్రాధాన్యత ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశం

ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ ఘటన ప్రస్తుతం గోదావరిఖని, రామగుండం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. విభేదాలను చల్లార్చేందుకు నిర్వహించిన సమావేశమే ఘర్షణకు వేదిక కావడంతో కార్యకర్తలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామం భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సి ఉంది.





రైతాంగం, చిరు వ్యాపారులు
ఆర్థిక అభివృద్ధి మా ధ్యేయం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రైతాంగం, చిరు వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి రుణాలు అందజేస్తామని సారధి ఫైనాన్స్ సి ఈ ఓ వివేక్ బన్సల్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సారధి ఫైనాన్స్ 100 వ శాఖను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల ఏర్పాటు చేసిన ఈ కొత్త శాఖతో ఉత్తర తెలంగాణలో సంస్థ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఆ ప్రాంతంలోని ఎంఎస్ఎంఈలు, పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపార యజమానులకు సకాలంలో, వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన ఆర్థిక పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అందించనున్నామన్నారు 2025 ఏప్రిల్ లో కార్యకలాపాలు ప్రారంభించిన సారధి ఫైనాన్స్, కేవలం 2026 ఆగస్టు 3 నాటికే 100 శాఖల మైలురాయిని చేరుకోవడం ద్వారా తన వేగవంతమైన వృద్ధిని, అలాగే ఆర్థిక సమ్మిళిత విస్తరణకు ఉన్న నిబద్ధతను తమ ఆస్తుల విలువను సమర్థంగా వినియోగించుకొని వ్యాపార విస్తరణ సాగుతుందన్నారు. ఈ విజయయాత్రలో భాగస్వాములుగా ఉండటం మాకు గర్వకారణం. సంస్థ మొత్తం బృందం ఇలాగే మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము" అని అన్నారు. సారధి ఫైనాన్స్ స్వతంత్ర డైరెక్టర్ శశి శేఖర్ వెంపటి,, టీవీఎస్ క్యాపిటల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ శ్రీనివాసన్ సిబ్బంది పాల్గొన్నారు.

హాస్పిటల్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలి...

పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎలాంటి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం-2010 కింద ఏర్పాటైన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ జిల్లా స్థాయి సమావేశం బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల వివరాలు, వివిధ శాఖల నుంచి రావాల్సిన ఎన్‌వోసీల స్థితిగతులపై అధికారులను ఆరా తీశారు. ఆలస్యానికి తావు లేకుండా పోలీసు, అగ్నిమాపక, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి అన్ని దరఖాస్తులను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని ఆసుపత్రులకు లోపాలను తెలియజేసి వాటిని సరిచేసుకునే అవకాశం కల్పించాలని, నిబంధనలకు అనుగుణంగా ఉన్న ఆసుపత్రులకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రైవేట్‌గా ఆరోగ్య సేవలు అందించే ప్రతి ఆసుపత్రి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ప్రతి ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఏ ప్రైవేట్ ఆసుపత్రి కూడా వైద్య సేవలు అందించరాదన్నారు. రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు అందిన వెంటనే అర్హతలు, ప్రమాణాలను పరిశీలించి ముందుగా ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేయాలని, అనంతరం అన్ని నిబంధనలు పాటించిన ఆసుపత్రులకు ఐదేళ్ల కాలపరిమితితో శాశ్వత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌తో పాటు సేవల చార్జీలు, టారిఫ్ వివరాలను ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని సూచించారు. అర్హత కలిగిన వైద్యులు, సిబ్బంది మాత్రమే వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని, అనర్హులు వైద్య సేవలు అందించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజగోపాలరావు, డెమో శ్రీనివాస్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డా. ఆకుల శైలజ, ప్రధాన కార్యదర్శి డా. మహేష్, పోలీసు, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.



గత ప్రభుత్వ నిరక్ష్యం వల్లే సింగరేణిలో అనేక సమస్యలు

కార్మికుల సంక్షేమ కోసం పోరాడే యూనియన్ ఐఎన్టియుసి మాత్రమే

మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్

రామగిరి ప్రభాతవార్త



గత ప్రభుత్వ వైఫల్యం వల్లే సింగరేణిలో అనేక సమస్యలు పేర్కొపోయాయని, కార్మికుల సంక్షేమం కోసం, పోరాడేది ఐఎన్టియుసి యూనియన్ మాత్రమేనని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ మినిమం వేస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. బుధవారంసెంటినరీ కాలనీలోని ఐఎన్ టియుసి కార్యాలయంలో ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాల వల్లే నేడు సింగరేణి సంస్థ అనేక సమస్యలను ఎదుర్కొంటోందని విమర్శించారు. 127 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించి సంస్థకు తీవ్ర నష్టం కలిగించారని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం మరియు వారి కుటుంబం అన్ని విధాలుగా సింగరేణిని దోచుకున్నారని అన్నారు.సింగరేణి కార్మికులకు పోరాటాలు కొత్త కాదని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమాన్ని కార్మికులు ఎప్పటికీ మరువరాదని పేర్కొన్నారు.మాయమాటలతో కంపెనీ యాజమాన్యంతో కుమ్మక్కై రాజకీయాలు చేస్తూ కార్మికుల జీవితాలను దెబ్బతీసిన వారిని కార్మికులు గుర్తుంచుకోవాలని అన్నారు.కోయగూడెం, సత్తుపల్లి బ్లాకులను కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై తమ అనుకూల సంస్థలకు అప్పగించిన విషయాన్ని కార్మికులు,మరచిపోలేదన్నారు. అలాగే ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా కార్మికుల సమస్యలను సమర్థంగా పరిష్కరించడంలో విఫలమైందని, కేవలం మాటలతో కార్మికులను మభ్యపెడుతోందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు తొలిసారిగా రూ.5,000 బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.గత ప్రభుత్వం నిరక్ష చేసిన నైనీ బ్లాక్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో ఉత్పత్తి ప్రారంభమైందని, ప్రస్తుతం జైపూర్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా జరుగుతోందని తెలిపారు. అలాగే ప్రజా ప్రభుత్వ కృషితో కోయగూడెం, మందమర్రి బ్లాకుల కేటాయింపుకు పోరాడి సాధించడం సింగరేణి పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.రాబోయే నాలుగు సంవత్సరాల్లో 12 నూతన గనుల ఏర్పాటు దిశగా కృషి చేస్తామని తెలిపారు. మార్ పేర్లు, సొంతింటి పథకం, మెడికల్ బోర్డు వంటి కార్మికుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, కార్మికుల హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం పోరాడే ఏకైక సంఘం ఐఎన్టియుసి యూనియన్ మాత్రమేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్లునర్సింహారెడ్డి, ధర్మపురి, అర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, అర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, కేంద్ర కార్యదర్శులు గడ్డం తిరుపతి, ఎల్లంకి రామారావు, మడ్డి రాజకుమార్, బిక్ష నాయక్, బ్రాంచ్ కార్యదర్శులు సాయికృష్ణ, పిట్ సెక్రటరీలు ఓసీపి -1 ప్రవీణ్ రెడ్డి, సదానందం, ఓసీపి-2 మనోహర్, కేన్ చారి, ఏఎల్పి కొమురయ్య, ఎస్ !! పిసి రమేష్, నాయకులు కండే రవి, బుద్దే సదానందం, గిరవేణి కొమురయ్య, మేకల మారుతీ, బత్తుల శంకర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి హత్య కేసును సేవించిన పోలీసులు నిందితుడి రిమాండ్

సీఐ రంజిత్ రావు

ఓదెల,ప్రభాతవార్త:



సుల్తానాబాద్ సర్కిల్ పరిధి ఓదెల మండలం మడక గ్రామంలో జరిగిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి మేకల అలియాస్ వేవచెట్టు మాదయ్య 70 దారుణ హత్య కేసును పోలీసులు వేగంగా సేదించారు సొంత తండ్రిని కిరాతకంగా హత్య చేసిన చిన్న కుమారుడు వేపచెట్టు బాపూరావును అరెస్టు చేసి క్రైమ్ నెంబర్ 105/2026 సెక్షన్ 103(1) బిఎంఎస్ క్రింద అతనిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు తెలిపారు నిందితుడైన బాపురావు ఏం పని చేయక ఖాళీగా తిరుగుతూ మద్యానికి, గుట్కా, జూదం, వంటి దురాలవాట్లకు బానిస అయ్యాడు తన జాలి ఖర్చు కోసం రోజు తండ్రికి వచ్చే పింఛన్ డబ్బుల ఆధారపడేవాడు గత రెండు నెలలుగా తండ్రి ఆరోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందడంతో తన దగ్గర ఉన్న డబ్బులు వైద్య ఖర్చులకే అయిపోయాయి ఈ క్రమంలో 4 ఆగస్టు 2026 మంగళవారం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో తండ్రి ఇంటి ముందు స్థానం చేస్తుండగా బాపూరావు మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని గొడవపడ్డాడని తన వద్ద డబ్బులు లేవని తండ్రి చెప్పడంతో ఆయనను చంపేస్తే కుటుంబ ఆస్తిని తన పేరట మార్చుకొని హాయిగా అమ్ముకోవచ్చానే దుర్బుద్ధితో బాపూరావు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు ఇంట్లో ఉన్న పెద్ద రాయి తీసి తండ్రి తల చాతి కాలపై తీవ్రంగా బాధడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు మృతుని పెద్ద కుమార్తె చంద సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొత్కపల్లి ఎస్సై సనత్ కుమార్ కేసు నమోదు చేయగా సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు దర్యాప్తు చేపట్టారు హత్య చేసిన అనంతరం పోలీసుల నుండి తప్పించుకునేందుకు నిందితుడు బాపూరావు కత్తితో తన ఎడమచేతి మనికట్టును కోసుకొని నాటకం మారుతూ సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు డిశ్చార్జ్ అయ్యాక ఊరిలో పరిస్థితి తెలుసుకోవడానికి బుధవారం మడక బస్ స్టాప్ దగ్గరకు రాగా పోలీసులు అతని అదుపులోకి తీసుకొని నిందితుడిని ఓదెల జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు జ్యుడీషియల్ రిమాండ్ గురించి హాజరు పరిచినట్లు సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు తెలిపారు

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

మల్యాల /ప్రభాతవార్త:

మల్యాల మండలం గొర్రెగుండం గ్రామానికి చెందిన ఎడ్ల మనోహర్ (18) ఐటిఐ మొదటి సంవత్సరం విద్యార్థి గత నెల 12న తమ వ్యవసాయ పొలంలో క్రిమిసంహారక మందు పిచికారి చేసే సమయంలో ప్రమాదాషాతో ఆ మందు నోట్లోకి వెళ్లి అస్వస్థతకు గురి కాగా మొదజగిత్యాల తర్వాత కరీంనగర్ నుండి హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ మనోహర్ బుధవారం నిమ్స్ ఆస్పత్రిలో మృతి చెందినట్లు మల్యాల పోలీసులు తెలిపారు, మృతుని తండ్రి లచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు,



మైనర్ బాలికపై అత్యాచారం కేసులో వ్యక్తి అరెస్ట్

మల్యాల/ ప్రభాతవార్త మల్యాల మండల కేంద్రానికి చెందిన మనోహర్ అనే వ్యక్తి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు మల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు, ఈ కేసు పై మల్యాల సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి నిందితుడైన మనోహర్ ను బుధవారం అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

ఉపాధి హామీ జల సంరక్షణ పనులను పర్యవేక్షించిన నోడల్ అధికారి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో 2025 26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనిలో భాగంగా వరద నీటిని కాలువల ద్వారా చెరువులో చేరేవేసే జల సంరక్షణ పనులు జరగగా అట్టి పనులను కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి డి చైతన్య పర్యవేక్షించారు. అట్టి పనులను జిపిఆర్ఎస్ ట్యాగ్ ద్వారా పరిశీలించి పనిచేసిన ప్రకారం గతంలో ఏదైతే పని జరిగినదని కూలీలకు డబ్బులు చెల్లించి ఎంబి చేసినారో ఏరియాను గుర్తించి పని జరిగినదని అట్టి పని బాగా జరిగిందని ఉపాధి హామీ పనుల టీమును ప్రశంసించారు.సర్పంచ్ కందికట్ల మధుసూదన్ పంచాయతి కార్యదర్శి కే టి రామారావు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ కవిత ఫీల్డ్ అసిస్టెంట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

వీధి కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలు



పెగడపల్లి, ప్రభాతవార్త:పెగడపల్లి మండలంలోని కీచులాటపల్లి గ్రామంలో బుధవారం వీధి కుక్కలు ఇద్దరు చిన్నారులు కొత్తపెల్లి శ్రీమాన్,శ్రీ మహి 18 నెలల చిన్నారులపై దాడి చేయడంతో వారు గాయపడ్డారు. గాయపడిన చిన్నారులను వారి తల్లిదండ్రులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.గ్రామంలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టి గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వివాహితపై ఆకతాయి వేధింపులు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

బాధితురాలి ఇంటికి వెళ్లి విచారించిన డీఎస్పీ పురుషోత్తం రెడ్డి

గొల్లపల్లి, ఆగస్టు 6 (ప్రభాతవార్త):మండలంలోని ఓ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న వివాహితపై వేధింపుల ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన రంగు చందుపై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్) చట్టంతో పాటు సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు,బాధితుల కథనం ప్రకారం, సోమవారం అర్ధరాత్రి నిందితుడు రంగు చందు అదే గ్రామానికి చెందిన 23 ఏళ్ల వివాహిత ఇంటి వద్దకు వెళ్లి తలుపులు గట్టిగా కొట్టాడు. ఎవరో తెలియక బయటకు వచ్చిన బాధితురాలితో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో బాధితురాలు పెద్దగా కేకలు వేయగా, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బయటకు రావడం గమనించిన నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు ఇతర సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఘటన తీవ్రత దృష్ట్యా జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి బుధవారం ఉదయం బాధితురాలి ఇంటికి చేరుకుని ఘటన జరిగిన తీరును ఆమెతో పాటు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు పురోగతిపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా బాధితురాలికి ధైర్యం చెప్పిన డీఎస్పీ, మహిళలపై వేధింపులు, ఎస్సీ, ఎస్టీలపై జరిగే నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి చంచబోమని స్పష్టం చేశారు. నిందితుడిని త్వరలోనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గంజాయి విక్రయ కేసులో నిందితుడికి 7 ఏళ్ల జైలు శిక్ష

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి సరఫరా, అమ్మకాల కేసులో నిందితుడికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ జగిత్యాల 1వ అదనపు జిల్లా !! సెషన్స్ న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే మల్లాపూర్ మండలంరేగుంట గ్రామానికి చెందిన రావులకరి నితిన్ (21)ను 2024 మార్చి 23న గొర్రపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీల సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతని వద్ద సుమారు 4 కిలోల గంజాయి లభ్యమైంది. విచారణలో రాయికల్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి మల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.అప్పటి మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి గంజాయి, సెల్‌ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దర్యాప్తు పూర్తి చేసిన మెట్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ చార్జ్‌షీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. దర్యాప్తులో సేకరించిన శాస్త్రీయ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఫోరెన్సిక్ నివేదికలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఎస్సై కిరణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య, సి.ఎం.ఎస్ ఎస్సై శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్, సి.ఎం.ఎస్ కానిస్టేబుల్ రాజును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

సైబర్ నేరాలు భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
సురక్షా కా తిరంగా -సైబర్ స్వతంత్ర
తెలంగాణ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన
జిల్లా ఎస్పీ

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే "సైబర్ జాగ్రూక్తా దివస్" కార్యక్రమంలో భాగంగా,సురక్ష కా తిరంగా - స్టే అలెర్ట్ , స్టే అవేర్నెస్ , స్టే సైబర్ సేఫ్ " అనే ప్రత్యేక సందేశంతో జగిత్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల పట్టణంలోని పీబీ ఫంక్షన్ హాల్‌లో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్ల పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ, డిజిటల్ భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. విద్యార్థులకు ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాలు, వాటి నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలని, ఫేక్ లింకులు, మోసపూరిత ఫోన్ కాల్స్, సోషల్ మీడియా మోసాలు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి మోసాలు, క్యూ ఆర్ కోడ్ స్కామ్‌లు, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ గేమింగ్ మోసాలు తదితర అంశాలపై సవివరంగా వివరించారు. ముఖ్యంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా ద్వారా నకిలీ అకౌంట్లు, ఫేక్ లింకులు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, గిఫ్ట్ ఆఫర్లు, లక్కీ డ్రా పేర్లతో మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, సందేశాలు లేదా లింకులను నమ్మవద్దని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ నంబర్, ఆధార్ వివరాలు, పాస్‌వర్డ్‌లు,వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో ఏదైనా అనుమానాస్పద లావాదేవీ లు లేదా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, అలాగే డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ. సైబరక్రైమ్. గవర్నమెంట్. ఇన్ పోర్టల్‌లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే ఆర్థిక నష్టాన్ని తగ్గించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.విద్యార్థులు తెలుసు కున్న విషయాలను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలకు కూడా తెలియజేసి సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత



కాలంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయని, సైబర్ మోసాలకు నేరస్తులు అనుసరిస్తున్న కొత్త పద్ధతులు ఏమిటని, వాటి పట్ల ప్రజలు ఎలాంటి అప్రమత్తతతో వ్యవహరించాలనే అంశాలను విద్యార్థులు నాటిక రూపంలో సందేశాత్మకంగా ప్రదర్శించారు. నాటికను ప్రదర్శించిన విద్యార్థులను జిల్లా ఎస్పీ అభినందించి వారి ప్రతిభను ప్రశంసిస్తూ బహుమతులను ప్రదానం చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఆగస్టు-2026 స్వాతంత్ర్య మాసం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "సురక్ష కా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు గంగారం, రవికిరణ్, సైబర్ క్రైమ్ ఎస్ఐలు కృష్ణ, దినేష్, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ తో పాటు మండలంలోని మోహన్ రావు పేట్, మాదాపూర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. కోరుట్లలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మొహన్‌రావుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల, మాదాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించి తరగతిగదులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన విధానంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాదాపూర్ లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూవిద్యార్థులే దేశ భవిష్యత్తని, బాగా చదివి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం కష్టపడాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కష్టాన్ని గుర్తించి క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని, ప్రతిభను చాటాలని ఏ సమస్య ఉన్నా నిర్భయంగా ఉపాధ్యాయులకు, అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం, అన్ని మౌలిక సదుపాయాలు అందేలా



నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు..అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు..

ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత

కోరుట్ల,ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ 11వ వార్డు ఝాన్సీ రోడ్డుకు చెందిన చౌట్పల్లి భవాని అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స చేయించుకునే స్తోమత లేకపోవడంతోవిషయాన్ని కాంగ్రెస్‌పార్టీ నాయకులు దాసరి రాజశేఖర్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లు తెలుపగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు తెలిపారు. స్పందించిన జువ్వాడి బ్రదర్స్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా,తక్షణమే స్పందించిన ఆయన నిమ్స్ ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ ప్రభుత్వం ద్వారా రూ. 5 లక్షల ఎల్ఓసి మంజూరు చేయగా,అట్టి ఎల్ఓసి ని బుధవారం కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి రాజశేఖర్ లతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.భవాని కుటుంబ సభ్యులు ఎల్ ఓ సి మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్,కోరుట్ల పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు దాసరి రాజశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



కోరుట్ల ఎస్సైగా శ్యామ్ రాజ్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల సబ్-ఇన్స్పెక్టర్ గా శ్యామ్ రాజ్ ను నియమిస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కోరుట్ల ఎస్ఐగా పని చేసిన చిరంజీవి ఇటీవల సస్పెండ్ కాగా ఆయన స్థానం ఖాళీ అయింది. జగిత్యాల వేకెన్సీ రిజర్వుల్లో ఉన్న శ్యామ్ రాజ్ ను కోరుట్ల ఎస్సై గా బదిలీ చేశారు.

హిందూ సనాతన హైందవ పరిరక్షణ బోర్డు ఏర్పాటు తెలంగాణ శ్రీనివాసుల ధ్యేయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణ కటాక్షాలతో భారతదేశంలో హిందూ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు కర్తవ్యం ఆ స్వామివారి నామ నామ ధ్యేయం పెట్టుకున్న శ్రీనివాసులు అందరిపై ఉందని తెలంగాణ శ్రీనివాసుల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.వకుల మాత శ్రీ వేంకటేశ్వర స్వామికి మొట్టమొదటగా ఆత్మీయతతో పెట్టుకున్న శ్రీనివాస నామ ధ్యేయం తమ తల్లిదండ్రుల ద్వారా తమకు లభించడం ఎంతో గర్వంగా ఉందని అలాంటి వెంకటేశ్వర స్వామి పేరు లభించడం పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. ఆ శ్రీనివాసుని కరుణ కటాక్షాలు పొందేందుకు ప్రతి ఒక్కరిలో దేవుడిని చూస్తూ ఇతరులకు సహాయం చేసి గుణాన్ని అవలంబించుకుంటూ ధర్మపరిరక్షణ కోసం జీవించడమే శ్రీనివాసుల గ్రూపు ఏర్పాటు ముఖ్యఉద్దేశ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెండవశనివారం రక్తదానశిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

పురుషోత్తమ క్షేత్రం ' పూరి '

బ్రహ్మశ్రీ డాక్టర్ గరైపల్లి మహేశ్వర శర్మ

కోరుట్ల, ప్రభాతవార్త :



సాక్షాత్తు శ్రీమహావిష్ణువు స్వయంగా నడయాడిన పురుషోత్తమ క్షేత్రం ఖిపూరి జగన్నాథఖి ప్రాంతమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ గరైపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన సప్తాహం 5వ రోజు కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మహేశ్వరశర్మ ప్రవచనం చేస్తూ శ్రీమహావిష్ణువు విశ్వకర్మను వెంటపెట్టుకొని పూరి క్షేత్రానికి వచ్చి, దేవ శిల్పి విశ్వకర్మచే శ్రీకృష్ణుడు, బలరాముడు, సుభద్ర విగ్రహాలను చెక్కించాడన్నారు. స్వామిస్వయంగా ఆలయ నిర్మాణంలో పాలుపంచుకున్న గొప్ప ప్రాంతం ఆ పురుషోత్తమ క్షేత్రమని పేర్కొన్నారు. ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ సమీపంలో పూరి జగన్నాథ్‌తో పాటూ కోణార్క సూర్య భగవాన్ క్షేత్రం తదితర పుణ్యక్షేత్రాలు వెలిసాయని మహేశ్వరశర్మ వివరించారు. మొదట సనాతన ధర్మ ప్రచార సమితి శాశ్వత సభ్యులు చౌదారపు శ్రీనివాస్, కొత్త హనుమయ్య దంపతులు గురు వందనం చేశారు. కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారామ్,పురాణ కమిటీ చైర్మన్ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, నిర్వాహకులు చౌదరి సూర్యకాంత్,ఎల్మి బుచ్చన్న, మోటూరి రాజేంద్రప్రసాద్, రాచమడుగు శ్రీనివాసరావు,మంచాల రాజలింగం,పుల్లూరి గోపాలకృష్ణమూర్తి, ఎనుగందుల రాజేంద్రప్రసాద్,చక్కరి వెంకటేశ్వర్లు,రుద్ర సుధాకర్,కొత్త గణేష్, గొడ్డుబర్ల చంద్రశేఖర్,కోటగిరి లక్ష్మీనారాయణ,గుండేటి భృగుమహర్షి,కట్టెకోల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

హిందూదేవాలయాల జోలికొస్తే ఎవ్వరినీ వదిలిపెట్టం

బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

పెద్దపల్లి , ప్రభాతవార్త :

కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా హిందువుల ఆలయాల పట్ల ముస్లీములు వ్యవహరిస్తున్న తీరు ఆమోదయోగ్యం కాదని, హిందూఆలయాల జోలికి వస్తే ఎవరినీ వదిలిపెట్టబోమని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ, పట్టణంలో గల అత్యంత పురాతనమైన శివాలయంలో నిత్యం శివనామస్మరణ చేసే మైకులను తొలగించాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్లిం కౌన్సిలర్ అస్లాం పర్వేజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అస్లాం ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆలయ నిర్వహకుల పట్ల వ్యవహరించిన తీరును గుజ్జుల తప్పుబట్టారు. ముస్లీములకు పోలీసులు భయపడి, వారికి కొమ్ముకాయడం సిగ్గుచేటన్నారు. అనాధిగా ఉదయం సమయంలో సుప్రభాతం, భక్తిపాటలు, శివనామస్మరణ జరుగుతోందని తెలిపిన ఆయన, ఉద్దేశ్యపూర్వకంగానే కాంగ్రెస్ కౌన్సిలర్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మజీదుల నుండి రోజుకు ఐదుసార్లు మైక్‌లలో శబ్దాలు వచ్చినప్పుడు గుర్తుకురాని నిబంధనలు, కేవలం హిందూ దేవాలయంలో మైక్ మోగితేనే పోలీసులకు గుర్తుకొస్తాయా అని నిలదీశారు.ప్రజాప్రతినిధిగా శాంతియుత వాతావరణాన్ని కాపాడాల్సింది పోయి, ఇరువర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించడం క్షమించరాని నేరమన్నారు. పోలీసులు ఇలాంటి ఏకపక్ష, ముందస్తు ప్రణాళికతో ఇచ్చే ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోకూడదని సూచించారు. ఆలయ నిర్వహకులపై పెద్దపల్లి సబ్ ఇన్స్‌పెక్టర్ వ్యవహరించిన తీరు సరికాదని, దీనికి మూల్యం చెల్లించక



తప్పదని స్పష్టం చేశారు. మత విద్వేషాలు రగిలించాలనే ఉద్దేశ్యంతో తప్పుడు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ముస్లిం కౌన్సిలరుపై ఆయా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు. ఆలయంలో యథావిధిగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సుప్రభాతం, మంత్రోచ్చారణలు, భజనలు మైక్‌ల ద్వారా కొనసాగుతాయని తేల్చి చెప్పారు. హిందువుల ఓట్లతో గెలిచి సమాజంలో శాంతియుతంగా ఉంటున్న హిందువుల హక్కులనే భంగపరచాలని చూస్తే బీజేపీ ఊరుకోదని హెచ్చరించారు. శాంతియుతంగా ఉండే హిందువుల సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని హితవు పలికారు. అధికారులు కానీ, ఇతర నాయకులు కానీ ఆలయ సంప్రదాయాలకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే పెద్దపల్లి వీధుల్లో బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పల్లె సదానందం, మీసా అర్జున్ రావు, జంగ చక్రధర్ రెడ్డి శిలావేరు ఓదెలు, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, పర్శ సమయ్య, ఠాకూర్ రాంసింగ్, చిలారపు పర్వతాలు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, శనిగరపు రమేష్, గర్రెపల్లి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్

మానకొండూర్, ప్రభాతవార్త: జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ డిమాండ్. బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సందర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కొత్త నిబంధనలను కింద ప్రభుత్వం తీసుకువచ్చారని, ముఖ్యంగా ఫోటో క్యాప్చర్ విధానం వంటి చర్యలు కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆరోపించారు. ఐరిస్ తీసుకోకపోవడంతో కూలీలు చేసిన పనికి వేతనాలు అందడం లేదన్నారు. మరొక పక్క సాంకేతిక సమస్యలు



మూలంగా కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త విధానం వల్ల ఉపాధి హామీ నిధులు కూడా తగ్గిపోతున్న అన్నారు. ఇది గ్రామీణ పేదల జీవనాధారానికి దెబ్బతిస్తే చర్య అన్నారు. కనీస కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రతి కూలికి 200 రోజులు పనులు కల్పించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న పాత బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రిటైర్మెంట్ ఎమ్మార్వో కు ఘన సన్మానం



జూలపల్లి,ప్రభాతవార్త:జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం జూలపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో రిటైర్మెంట్ ఎమ్మార్వో రమేష్,రిటైర్డ్ అయి ఈరోజు జూలపల్లి తాహసిల్దార్ కార్యాలయం కు రావడం జరిగింది.జూలపల్లి మండల తాహసిల్దార్ దత్తు ప్రసాద్,మాజీ జెడ్పిటిసి కత్తెర్ల రాజయ్య,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాకకుల అనిల్,మానుమండ్ల శ్రీనివాస్,సూర్య పత్రిక రిపోర్టర్ తాటిపల్లి శ్రీనివాస్,ఆవుల సంతోష్ యాదవ్,ఉప సర్పంచ్లు దాడి మనోహర్,జెకె యాదవ్,సిపెల్లి గోపాలకృష్ణ,అమరగాని సాయి గౌడ్ రిటైర్డ్ తాహసిల్దార్ జూలపల్లి లో ఎన్నో సేవలందించి,ప్రజల మన్ననలు పొందడం జరిగిందని అన్నారు.

పదవీ బాధ్యతలు స్వీకరించిన సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి



జూలపల్లి,ప్రభాతవార్త:ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆశీస్సులతో జూలపల్లి సహకార సంఘం పిఏసిఎస్ చైర్మన్ గా నియమితులై, బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించిన లోక జలపతి రెడ్డి ని, నూతన పాలక వర్గ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోచాలు యాదవ్,దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణు గోపాల్ రావు,సీఈఓ గీసి సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి స్వామి,ఎదుళ్ల కనకయ్య,బొంగాని రమేష్,పోట్టాల శంకరయ్య,సిరికొండ కొమురయ్య,ఈర్ల స్వామి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ,మారమ్మ బోనాల ఉత్సవాల్లో సర్పంచ్ సతీష్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో బుడిగజంగాల కులదైవాలైన పోచమ్మ, మారమ్మ దేవతల బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు ఈ బోనాల ఉత్సవాలు ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా డప్పు చప్పుళ్ల నడుమ బోనాలు సమర్పించి, యాట పిల్లలతో అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా కొనసాగుతుందని సంగం పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సిరిగిరి సమ్మక్క రాజారం, కుల పెద్దలు గురువప్ప, సారయ్య, చంద్రయ్య, గంగారాం, రమేష్‌తో పాటు గ్రామస్థులు సంగం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లి పాలతోనే శిశువుకు ఆరోగ్యం

-ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



ఓదెల,ప్రభాతవార్త:ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె, బాయమ్మపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిశువుల ఆరోగ్యానికి తల్లిపాల ప్రాముఖ్యత, జననం నుంచి తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే అందించాల్సిన అవసరంపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్, బాయమ్మపల్లి సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజు, గ్రామ కార్యదర్శులు శ్రీనివాస్, అమూల్య, నాయకులు కావటి రాజు, గాలి రాజు, మద్దూరి కుమార్, ఆలేటి స్వప్న రెడ్డి, వార్డు సభ్యులు తూడే అహల్య, కందుల అనిత, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్ సీడీపీవో సిబ్బంది స్వప్న, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. తల్లిపాల ప్రాధాన్యతను ప్రతి కుటుంబం గుర్తించి శిశువులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలని తల్లులకు సూచించారు.

ఐసెట్ ధ్రువపత్రాల పరిశీలన ముగింపు

250 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి

గోదావరిఖని, ప్రభాతవార్త:



స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఐసెట్2026 తొలి విడత ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ విజయవంతంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇనుగాల మనోహర్ తెలిపారు. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనకు మొత్తం 250 మంది అభ్యర్థులు హాజరై తమ విద్యార్హతలు, ఇతర ధ్రువపత్రాలను పరిశీలింపజేసుకున్నట్లు చెప్పారు.ధ్రువపత్రాల పరిశీలన పూర్తిచేసుకున్న విద్యార్థులు తమకు కేటాయించిన లాగిన్ ద్వారా వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు ఎన్‌యూజీకేఎస్ఎఫ్‌ను తొలి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమంలో వెరిఫికేషన్ అధికారులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సుధా, డాక్టర్ అంబిక, డాక్టర్ శ్యాంప్రసాద్, డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పాలకవర్గంపై కానీ సర్పంచ్ పై కానీ తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమని సర్పంచ్ రేకుల జ్యోతి అన్నారు బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ గ్రామసభ నిర్వహిస్తామని సోషల్ మీడియాలో గ్రామపంచాయతీ ప్రజలకు తెలియజేశామన్నారు పాలకవర్గం చేస్తున్న అభివృద్ధి పనుల ను చూసి ఓర్వలేక నరేష్ అనే వ్యక్తి పాలకవర్గపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడన్నారు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి మహిళా సర్పంచ్ అని చూడకుండా కించపరిచే విధంగా మాట్లాడడన్నారు నేను సర్పంచ్ గా ఎన్నికైన ఎనిమిది నెలలుగా ఎప్పుడైనా రహస్యంగా గ్రామసభ నిర్వహించలేదన్నారు ఇలాంటి తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి ఆధారాలతో నిరూపిస్తే దేనికైనా సిద్ధమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు కార్యక్రమంలో ఈమెతో పాటు ఉప సర్పంచ్ మేడి అశోక్ పాలకవర్గం సభ్యులు ఉన్నారు

తెలంగాణ రక్షణ సేనలో జోరుగా చేరికలు

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:

తెలంగాణ రక్షణ సేనలో చేరికలు కొనసాగుతున్నాయి. మంగళవారం మెట్ పల్లిలో జరిగిన కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రఘు ఆధ్వర్యంలో పలువురు యువత తెలంగాణ రక్షణ సేనలో చేరారు. వారికి డాక్టర్ రఘు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. చిన్న మెట్ పల్లి యూత్ అధ్యక్షులు చిలువేరి నితిన్, కోరుట్ల 16 వార్డ్ యూత్ నేతలు కొండా బృహదేశ్వర్, మైస నరేందర్, శృంగారపు రాము, పసుల పవన్, బెజ్జరపు మణికంఠ తదితరులు చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అజార్ భాయ్, సుఖేందర్ గౌడ్, లింగాపెల్లి సంజీవ్,రాజన్న,



నాని, ప్రశాంత్ ముఖిమ్, తోట శ్రీనివాస్, గంగాధర్, వెంకటేష్, ప్రణీత్, నాగరాజు, నారాయణ, ప్రణయ్ గౌడ్ పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ కౌన్సిలర్లు

మెట్‌పల్లి కల్చరల్, ప్రభాతవార్త:

బోనాల పండుగ సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ మహాలక్షి ్మ అమ్మవారిని బుధవారం బీజేపీ పట్టణ అధ్యక్షులు ధోనికెల నవీన్, బీజేపీ కౌన్సిలర్లు దొనికేల శిరీషనవీన్, ధర్మపురి స్వరూప వేణుగోపాల్, బొడ్ల ఆనంద్ తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ



నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా ఆషాఢ మాస బోనాల వేడుకలు

మెట్‌పల్లి కల్చరల్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను శ్రీ సరస్వతి శిశు మందిర్ కళానగర్ పాఠశాలలో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఈ వేడుకలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా విద్యార్థినులు పట్టు లంగాలు, సాంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు ఎత్తుకుని పాఠశాల ప్రాంగణంలో ఊరేగింపుగా రావడం అందరినీ ఆకట్టుకుంది. డోలు, డప్పు వాయిద్యాల నడుమ విద్యార్థులు ప్రదర్శించిన పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. అలాగే



కొందరు చిన్నారులు మహంకాళి అమ్మవారి వేషధారణలో అలరించి భక్తులను ఆకట్టుకున్నారు. తెలంగాణ జానపద గేయాలు, సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, ప్రబంధకారిణి సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

మహాలక్ష్మి అమ్మవారికి గంగాపుత్రుల బోనాలు సమర్పణ

మెట్‌పల్లి కల్చరల్, ప్రభాతవార్త: మెట్‌పల్లి పట్టణ గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకుని శ్రీ మహాలక్షి ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గంగపుత్రులు సాంప్రదాయ గోల్లెండ్లతో పట్టణంలో ఊరేగింపుగా బయలుదేరి, ఊరి పోచమ్మ తల్లి చావడి వద్ద భూమాతకు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్షి ్మ అమ్మవారికి బోనం సమర్పించి, బెల్లపు అన్నంతో నైవేద్యం అర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలోని తొలి బుధవారం రోజున గోల్లెండ్లతో ఊరేగింపుగా వెళ్లి మహాలక్షి ్మ అమ్మవారికి బోనం సమర్పించడం తమ సంఘం ఆనవాయితీ అని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ



సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పర్రే శంకర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఆర్మూర్ నరేందర్, మాన్కాల చిన్నయ్య, పర్మి నరసయ్య, ఆర్మూర్ రాజేష్, పారుపెల్లి పాల శంకర్, పారుపల్లి కిషన్, పారుపల్లి రమేష్, నాగయ్య, దీపక్, బొబ్బిలి శ్రీనివాస్, లోకేష్, రవి, పోచయ్య, రాజేశ్వర్, వాల్‌గోట్ సాయిలు తదితర గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి పట్టణంలోని 16వ వార్డు చైతన్యనగర్ కాశిబాగ్‌కు చెందిన చిట్యాల సత్తయ్య ఇటీవల మృతి చెందగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చిన జువ్వాడి కృష్ణారావు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట



ప్రణయ్, మెట్‌పల్లి పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ముత్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండలం రత్నాపూర్ గ్రామంలో ఇటీవల పాము కాటుతో మృతిచెందిన కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు.అనంతరం మాట్లాడిన



ఎమ్మెల్యే మల్లాపూర్‌లో ఉన్న మోడల్ స్కూల్ బ్రిడ్జి పనులపై స్పందించారు. బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడనని, పనులను వేగవంతం చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.విద్యార్థులు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయించడం తన ప్రాధాన్యత అని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.



గంజాయి విక్రయ కేసులో నిందితుడికి 7 ఏళ్ల జైలు శిక్ష

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి సరఫరా, అమ్మకాల కేసులో నిందితుడికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ జగిత్యాల 1వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే మల్లాపూర్ మండలంరేగుంట గ్రామానికి చెందిన రావులకరి నితిన్ (21)ను 2024 మార్చి 23న గొర్రపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీల సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతని వద్ద సుమారు 4 కిలోల గంజాయి లభ్యమైంది. విచారణలో రాయికల్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి మల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.అప్పటి మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి గంజాయి, సెల్‌ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దర్యాప్తు పూర్తి చేసిన మెట్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ చార్జ్‌షీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. దర్యాప్తులో సేకరించిన శాస్త్రీయ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఫోరెన్సిక్ నివేదికలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఎస్సై కిరణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య, సి.ఎం.ఎస్ ఎస్సై శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్, సి.ఎం.ఎస్ కానిస్టేబుల్ రాజును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ట్రాలీ చెత్తకుప్పల్లో, ఇంజన్ షెడ్డులో..

- అధికారుల పరాకాష్టకు నిదర్శనం

- సంవత్సరకాలంగా నిరుపయోగం లేని ట్రాక్టర్

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల అభివృద్ధి కోసం కేటాయించిన లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆస్తి అధికారుల బాధ్యతారాహిత్యంతో బూడిదలో పోసిన పన్నీరవుతోంది. గత సంవత్సర కాలంగా ట్రాక్టర్ ట్రాలీ చెత్తకుప్పల్లో, దాని ఇంజన్ షెడ్డులో మూలనపడి పూర్తిగా పనికిరాకుండా పోతున్నా స్థానిక ఏపీఎం గానీ, ఇతర ఉన్నతాధికారులు గానీ కనీసం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. పలు వార్తాపత్రికలలో వరుస కథనాలు వస్తున్నా అధికారుల్లో కించిత్ చలనం కూడా లేకపోవడం వారి నిరక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తోంది.మహిళా సంఘాల జీవనోపాధికి, ఆదాయ వనరుగా ఉపయోగపడాల్సిన ట్రాక్టర్, అధికారుల పర్యవేక్షణ లోపంతో సంవత్సర కాలంగా తుప్పుపట్టిపోతోంది. క్షేత్రస్థాయిలో ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నా జిల్లా అధికారులు కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిరక్ష్యానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే యుద్ధప్రాతిపదికన ట్రాక్టర్‌ను మరమ్మతు చేయించి మహిళా సంఘాల ఆధ్వర్యంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు, సంఘాల ప్రతినిధులు బలంగా డిమాండ్ చేస్తున్నారు.



సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:





విద్యార్థి దశ నుండే సైబర్ మోసాలకు ఫుల్ స్టాప్ పలికి కలిసి సైబర్ సురక్షిత తెలంగాణను నిర్మిద్దాం అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సురక్ష కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ సైబర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో కలిసి సైబర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ మోసాలపట్ల ప్రజలను, విద్యార్థులను అప్రమత్తం చేసి, సురక్షితమైన డిజిటల్ వినియోగంపై చైతన్యం కల్పించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారని, అత్యాశకు లోనై వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్ప వద్దని సూచించారు. సోషల్ మీడియా, వాట్సాప్,టెలిగ్రామ్,ఇన్‌స్టాగ్రామ్ తదితర వేదికల ద్వారా వచ్చే పెట్టుబడి, జాబ్ ఆఫర్లు, ముఖ్యంగా స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో చేసే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అంటూ వచ్చే ఫోన్ కాల్స్, లోన్ యాప్స్, మొదలగు మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలు వచ్చిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలన్నారుసైబర్ మోసానికి గురైన వెంటనే, ముఖ్యంగా గోల్డెన్ అవర్ (మొదటిగంట) లోనే 1930 సైబర్ హెల్ప్‌లైన్కు కాల్ చేసి లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసి తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు,సి.ఐ శ్రీనివాస్,ఎస్.ఐ లు గణేష్, నాగరాజు, జునైద్, సైబర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలేవి?

వర్షాలతో పెరిగిన దోమల బెడద..ప్రజల్లో ఆందోళన..

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాల్లో వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి దోమల బెడద తీవ్రంగా పెరిగింది.సాయంత్రం వేళ బయటకు రావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది.గ్రామాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దోమల నివారణకు గ్రామస్థాయి అధికారులు తగిన చర్యలు చేపట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.కనీసం ఫాగింగ్ నిర్వహించకపోవడంతో దోమల సమస్య రోజురోజుకు తీవ్రమవుతోందని అంటున్నారు.కొన్ని గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా ఫాగింగ్ యంత్రాలను వినియోగించలేని పరిస్థితి ఉందని సర్పంచులు పేర్కొంటున్నారు.వర్షాకాలంలో కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగీ వంటి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నప్పటికీ అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం,నిల్వ నీటిని తొలగించడం, ఫాగింగ్ నిర్వహించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.వ్యాధులు ప్రబలకముందే అధికారులు అప్రమత్తమై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రతి గ్రామంలో పారిశుద్ధంపై ప్రత్యేకదృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :

మండలం లోని వెంక ట్రావుపల్లె, కేశన్నపల్లి, ఆరెపల్లె గ్రామా ల్లో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వ హించారు.



ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ చంద్రకళ పాల్గొన్నారు .ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం ఎంతో అవసరమని తెలిపారు.తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని,అవే శిశువుకు సంపూర్ణ పోషకాహారం,రోగనిరోధక శక్తిని అందిస్తాయని వివరించారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు,చిన్నారుల తల్లులకు పోషకాహారం,పరిశుభ్రత,శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు.తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి కుటుంబం గుర్తించి చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ లు,ఉప సర్పంచులు ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు సుగుణ, పద్మ,రీచ, గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.

తల్లిపాలే చిన్నారులకు శ్రీరామరక్ష: సీడీపీఓ సబి

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:



జయప్రకాష్ నగర్ కమ్యూనిటీ భవనంలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్స వాలుప్రపంచ తల్లిపాల వారోత్స వాలను పురస్కరించుకొని అంబేడ్కర్‌నగర్ సెక్టార్ పరిధిలోని జయప్రకాష్ నగర్ కమ్యూనిటీ భవనంలో తల్లిపాల దినోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిశుఅభివృద్ధి ప్రాజెక్టు అధికారి సబిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి విశేషంగా పెరుగుతుందని తెలిపారు. పుట్టిన మొదటి మూడు సంవత్స రాల వయస్సులోనే పిల్లల మెదడు ఎదుగుదల దాదాపు ఎనభై శాతం వరకు జరుగుతుందని, కాబట్టి తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని వివరించారు.అనంతరం సహాయ శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి ఉమారాణి మాట్లాడుతూ.. బిడ్డ జీవితంలో మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు ఉన్న తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమైనవని, ఈ సమయంలోనే పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల వేగంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సి న పోషకాహారం మరియు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం చివరలో ఆరు నెలలు పూర్తయిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు అంజలి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత,అంగన్వాడీ ఉపాధ్యాయులు, కార్యకర్తలు, గర్భిణులు,బాలింతలు ,స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు మధ్య మానేర్ నుండి నీటి విడుదల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మధ్య మానేరు రేడియల్ గేట్ల నుండి నేడు ఉదయం 9:00 గంటలకు దిగువకు ఎల్ ఎం డి రిజర్వాయర్ కు త్రాగునీరు కోసం నీటిని విడుదల చేయనున్నట్లు సంబంధిత అధికారులు బుధవారం తెలిపారు.2 వేల క్యూ సెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందన్నారు.దిగువ గ్రామాలకు సంబంధించిన పోలీసు, రెవెన్యూ అధికారులు,ప్రజాప్రతినిధులు గ్రామస్తులను అప్రమత్తం చేయాలని కోరారు.అలాగే వాగులో ఉన్న మోటార్లను వీలైనంత త్వరగా తొలగించాలని,పశువులను వాగు దగ్గరకు రాకుండా చూడాలని సూచించారు.

సిరిసిల్ల వార్త



హర్ ఘర్ తిరంగా
విజయవంతానికి బీజేపీ కార్యాచరణ

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త:



హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 6 నుంచి 15 వరకు మండల స్థాయి సమావేశాలు, ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ,తిరంగా ర్యాలీలు, తిరంగా యాత్రలు నిర్వహించాలని సూచించారు. ప్రతి బీజేపీ కార్యకర్త తన ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించాలని కోరారు. సమావేశం అనంతరం జిల్లా ఎక్స్‌సర్వీస్‌మెన్ సెల్ కన్వీనర్ పవన్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు. సమావేశంలో పార్టీ జిల్లా, మండల నాయకులు, మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిర్యాదులో జాప్యం చేయకుండా స్పందించాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

గంభీరవుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రజా ఫిర్యాదులో జాప్యం చేయకుండా స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణం స్పందించి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు. బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తు పురోగతి,రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ వ్యవస్థ అమలు,రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై అక్కడున్న వారితో ఆరా తీశారు. అనంతరం అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు డయల్ 100 స్థానంలో అమల్లోకి వచ్చిన డయల్ 112 అత్యవసర సేవలపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ అత్యవసర సమయంలో డయల్ 112ను వినియోగించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. రాత్రి సమయాల్లో గ్రామాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, పెట్రోలింగ్ చేసే సమయంలో రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల, అనుమానిత వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని కోరారు. వాటిపై అవగాహన కల్పించాలన్నారు.ఎస్పి వెంట సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌హెచ్-563 భూసేకరణ

బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ నిర్వహించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:

జాతీయ రహదారి ఎన్‌హెచ్-563 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. కోరుట్ల (101),తాటిపల్లి (85),చల్‌గల్ (04) గ్రామాలకు చెందిన గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించి న మొత్తం 189 మంది అవార్డుదారుల కేసులపై విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా భూమి యజమానులు, వారి తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా, సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. అలాగే జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు. బాధిత రైతుల అభ్యర్థనలు, రికార్డులు, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం



తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, కలెక్టరేట్ జీ సెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్‌కుమార్, న్యాయవాదులు,భూసేకరణ బాధిత రైతులు , తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ విజ్ఞప్తికి స్పందించిన ఇరిగేషన్ అధికారులు

కెనాల్ గైడ్‌వాల్ ను పరిశీలించిన డి.ఈ , ఏ.ఈ ఎస్టిమేషన్ వివరాల సేకరణ

బీర్‌పూర్ ,ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో దెబ్బతిన్న కెనాల్ గైడ్ వాల్ పరిష్కారానికి స్థానిక సర్పంచ్ తోగిటి సత్తవ్వ చూపిన చొరవతో అధికారులు తక్షణమే స్పందించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, కెనాల్ ద్వారా వచ్చిన నీరు కండ్లపల్లి గ్రామంలోని రోడ్డుపై ఏకధాటిగా ప్రవహించింది. దీంతో కెనాల్ గైడ్ వాల్ పూర్తిగా దెబ్బతిని, కూలిపోవడంతో కెనాల్ నీటి సరఫరకు అవరోధంగా మారి కెనాల్ నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ప్రజా రవాణాకు తీవ్ర తీవ్ర విఘాతం కలిగింది.ఈ తీవ్రమైన సమస్యను గమనించిన గ్రామ సర్పంచ్ తోగిటి సత్తవ్వ, గ్రామ నాయకుడు సురేందర్ తో కలిసి ఇరిగేషన్ డి.ఈ రవీందర్ మరియు మండల ఏ.ఈ అనిల్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారికి వివరంగా వివరించి, వెంటనే రోడ్డు గైడ్ వాల్ మరమ్మత్తులు చేపట్టాలని కాలువలో కూలిన గైడ్వాల్ వ్యర్థాలను తొలగించాలని కోరినట్టు తెలిపారు.సర్పంచ్ విజ్ఞప్తిపై అత్యంత సానుకూలంగా స్పందించిన అధికారులు మంగళవారం కండ్లపల్లి - రంగాసాగర్ వేలే రహదారిని అనుకోని ఉన్న కెనాల్ గైడ్ వాల్ ను పూర్తి స్థాయిలో పరిశీలించారు. దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం, మరమ్మత్తులకు కావలసిన నిధుల అంచనా (ఎస్టిమేట్) వివరాలను సిద్ధంటీ



చేస్తున్నామని నిధులు మంజూరు5 కాగానే వీలైనంత త్వరగా మరమ్మత్తు పనులను చేపట్టి, ప్రజలకు , రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని సర్పంచ్ మరియు స్థానిక నాయకులకు హామీ ఇచ్చినట్టుగా సర్పంచ్ తెలిపారు. సమస్య తీర్చడానికి తక్షణమే స్పందించి కెనాల్ ప్రాంతాన్ని పరిశీలించిన డి.ఈ , ఏ.ఈ లకు సర్పంచ్ తోగిటి సత్తవ్వ, నాయకుడు సురేందర్ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కెనాల్ మరమ్మత్తు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తెస్తే ప్రయాణికులకు, అటువైపు వెళ్లే రైతులకు గ్రామస్తులకు ఎంతో మేలు జరుగుతుందని అధికారులు కోరారు .సమస్య ఏదైనా సరే తక్షణమే స్పందిస్తూ,అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ తోగిటి సత్తవ్వకు కండ్లపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

బోనాల సందడితో కళకళలాడిన శ్రీ కృష్ణవేణి పాఠశాల

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను చిన్నారుల కేరింతలు, జానపద కళల సందడి, భక్తి పారవశ్యంతో స్థానిక శ్రీ కృష్ణవేణి పాఠశాలలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన విద్యార్థులు, అందంగా అలంకరించిన బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగవల్లులు, పూలతో సుందరంగా అలంకరించారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు బోనాల పండుగకు సంబంధించిన జానపద గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో తమ సంస్కృతిపై గౌరవభావాన్ని పెంపొందించడమే కాకుండా, వారిలో సామాజిక చైతన్యాన్ని కూడా పెంచుతాయని పేర్కొన్నారు. కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,



బోనాల వంటి సంప్రదాయ పండుగలను పాఠశాల స్థాయిలో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు తెలంగాణ వారసత్వంపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు.ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు జానకిరామ్,రాము,కిరణ్,దివ్య, మల్లేశ్వరి, సౌమ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగ ను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.

మోతేలో మారెమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

జాగృతి హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ ప్రత్యేక ఆకర్షణ

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం మోతే గ్రామంలో బుధవారం మారెమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు,అభిషేకాలు నిర్వహించారు.మహోత్సవంలో జాగృతి హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సంప్రదాయ నృత్యాలు,భక్తి గీతాలు, జానపద ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. వారి క్రమశిక్షణ,ప్రతిభ,వేదికపై చూపిన ఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకుంది.గ్రామ పెద్దలు,భక్తులు జాగృతి



హై స్కూల్ యాజమాన్యాన్ని,ఉపాధ్యాయులను అభినందిస్తూ విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో పాఠశాల విశేష కృషి చేస్తోందని ప్రశంసించారు.

జగిత్యాల వార్త



ఆషాడ మాసపు మైదాకు సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో బుధవారం ఎన్ స్ స్ మరియు హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఆషాడ మాసపు మైదాకు సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు కళాశాల ఆవరణలోని మైదాకు మొక్క నుండి ఆకులను సేకరించి చక్కగా నూరి చేతులకు అలంకరించుకున్నారు. హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ మైదాకు యొక్క ఔషధ విలువలను వివరిస్తూ, ఈ వర్షాకాలంలో మైదాకును పెట్టుకోవడం వల్ల వివిధ రకాల చర్మ వ్యాధుల నుండి రక్షణ ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. చంద్రయ్య, ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.సంగీతారాణి, డా.శ్రీలత,డా.సుజాత, హెల్త్ క్లబ్ కో ఆర్డినేటర్ నీరజ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతాంగం, చిరు వ్యాపారులు

ఆర్థిక అభివృద్ధి మా ధ్యేయం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రైతాంగం,చిరు వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి రుణాలు అందజేస్తామని సారధి ఫైనాన్స్ సిఈఓ వివేక్ బస్సల్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో సారధి ఫైనాన్స్ 100 వ శాఖ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల ఏర్పాటు చేసిన ఈ కొత్త శాఖతో ఉత్తర తెలంగాణలో సంస్థ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు,ఆ ప్రాంతంలో ని ఎంఎస్ఎంఈలు, పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపార యజమానులకు సకాలంలో, వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన ఆర్థిక పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అందించనున్నామన్నారు. 2025 ఏప్రిల్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన సారథి ఫైనాన్స్, కేవలం 2026 ఆగస్టు 3 నాటికే 100 శాఖల మైలురాయిని చేరుకోవడం ద్వారా తన వేగవంతమైన వృద్ధిని, అలాగే ఆర్థిక సమ్మిళిత విస్తరణకు ఉన్న నిబద్ధతను తమ ఆస్తుల విలువను సమర్థంగా వినియోగించుకొని వ్యాపార విస్తరణ సాగుతుందన్నారు.ఈ విజయయాత్ర లో భాగస్వాములుగా ఉండటం మాకు గర్వకారణం. సంస్థ మొత్తం బృందం ఇలాగే మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి స్తున్నాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సారధి ఫైనాన్స్ స్వతంత్ర డైరెక్టర్ శశి శేఖర్ వెంపటి,, టీపీఎస్ క్యాపిటల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ శ్రీనివాసన్ సిబ్బంది పాల్గొన్నారు.

జగిత్యాల పోలీసు శాఖలో ఎస్సైల బదిలీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పోలీసు శాఖలో పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీసీఆర్‌బీలో విధులు నిర్వహిస్తున్న ఎన్. సదాకర్‌ను ధర్మపురి పోలీస్ స్టేషన్ ఎస్సై 1గా నియమించారు. ధర్మపురిలో పనిచేస్తున్న మహేష్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. జి. శ్యాంరాజ్‌ను కోరుట్ల పోలీస్ స్టేషన్ ఎస్సైగా నియమించారు. ఈ మేరకు జిల్లా పోలీసు శాఖలో బదిలీ ఉత్తర్వులు అమల్లోకి వచ్చాయి.

నూతన కలెక్టరేట్‌కు పకడ్బందీగా షిఫ్టింగ్

సామగ్రి, ఫైళ్లు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రతి బ్లాక్ వారీగా ప్లానింగ్ తో ముందుకెళ్లాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్ , ప్రభాతవార్త:



నూతన జిల్లా కలెక్టరేట్ భవనానికి కార్యాలయాల తరలింపు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. పాత కలెక్టరేట్ నుంచి తరలించే ఫైళ్లు, ఫర్నిచర్, కంప్యూటర్లు, ఇతర సామగ్రి దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బుధవారం నూతన కలెక్టరేట్ భవనాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రౌండ్, మొదటి, రెండో అంతస్తుల్లో ఏర్పాటు చేస్తున్న వివిధ శాఖల కార్యాలయాలు, అధికారుల ఛాంబర్లు, అడిషనల్ కలెక్టర్ల కార్యాలయాలు, సమావేశ మందిరాలు, వీవీఐపీ గదులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. దాదాపు రెండు గంటల పాటు ప్రతి కార్యాలయానికి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి బ్లాక్‌కు సంబంధించిన కార్యాలయాల వివరాలను డయాగ్రామ్ రూపంలో సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఏ శాఖ ఎక్కడ పనిచేయనుందో స్పష్టంగా కనిపించేలా కార్యాలయాల కేటాయింపు చేపట్టాలని సూచించారు. కలెక్టరేట్‌లో పనిచేసే అధికారులు, ఉద్యోగుల వివరాలను సేకరించి, ప్రణాళిక ప్రకారం సిట్టింగ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. లయన్ డిపార్ట్మెంట్లకు సంబంధించి ఒకటే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.కార్యాలయాల్లో ఏసీలు, ఫర్నిచర్, కర్టెన్లు, విద్యుత్, తాగునీటి సదుపాయం, టీఫైబర్ నెట్‌వర్క్ తదితర అన్ని మౌలిక వసతులు ప్రారంభానికి ముందే సిద్ధం చేయాలని ఆదేశించారు. మీటింగ్ హాల్‌తో పాటు వీవీఐపీల సమావేశాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.కలెక్టరేట్‌కు వచ్చే వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, ఇతర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని షిఫ్టింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి నూతన కలెక్టరేట్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పాత కలెక్టరేట్ భవనానికి సంబంధించిన రిపేర్లు చేపట్టాలని ఆదేశించారు. కొత్త కలెక్టరేట్ భవనానికి సంబంధించిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, ఏవో సుధాకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాలీచరణ్, ఆర్ అండ్ బీ ఈఈ కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జ్యోతిష్మతిలో 'సురక్ష కా తిరంగా - ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' సైబర్ అవగాహన కార్యక్రమం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్‌లో జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల జ్యోతిష్మతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (జిట్స్)లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో 'సురక్ష కా తిరంగా - ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' అనే సైబర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిట్స్ స్పార్క్ క్లబ్, ఎన్‌సీసీ విభాగం సంయుక్తంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ పీ. వెంకట రమణ మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, క్యూఆర్ కోడ్‌లు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు వంటి అంశాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. మోసపూరిత పెట్టుబడి పథకాలు, డిజిటల్ అరెస్ట్, సోషల్ మీడియా మోసాలు, డీప్‌ఫేక్‌లు వంటి కొత్త తరహా మోసాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.కరీంనగర్ సైబర్ క్రైమ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రమేష్ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకుని వివిధ రకాలుగా మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించడం, రెండు దశల భద్రత (టూఫ్యాక్టర్ ఆథెంటికేషన్) అమలు చేయడం వంటి సైబర్ భద్రతా చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.జ్యోతిష్మతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ జె. సాగర్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం నేటి అవసరమని పేర్కొన్నారు. సంస్థ కార్యదర్శి జె. సుమిత్ సాయి మాట్లాడుతూ, విద్యార్థుల్లో డిజిటల్ బాధ్యత, సైబర్ అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించి, ఆన్‌లైన్ మోసాలను నివారించే మార్గాలపై నిపుణులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎండీ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రమేష్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జి. అనూష, ప్రిన్సిపాల్ డా. టి. అనిల్ కుమార్, డీన్ అకాడెమిక్స్ అండ్ ఆడిట్ డా. పి.కె. వైశాలి, అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి డా. కె. శశికాంత్, స్పార్క్ క్లబ్ కోఆర్డినేటర్లు, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊటూర్ సొసైటీఅధ్యక్షుడిగా ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి

-లక్ష్మీపూర్‌లో ప్రమాణ స్వీకారం చేపట్టిన నూతన పాలకవర్గం

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని ఊటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లక్ష్మీపూర్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఊటూర్ సొసైటీ అధ్యక్షుడిగా ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, (వేగురుపల్లి), సంఘం డైరెక్టర్లు ఎడ్ల శ్రీధర్ (లక్ష్మీపూర్), కనెవెని మదునయ్య(లక్ష్మీపూర్),కొమ్మగుళ్ల స్వరూప (లక్ష్మీపూర్), మందల బక్కరెడ్డి (రంగపేట), గోపు శ్రీనివాస్ రెడ్డి(రంగపేట), బొంగాని కనకయ్య (ఊటూరు), కంకణాల భూమిరెడ్డి(ఊటూరు), ఆ పూరి ప్రేమలత,(ఊటూరు), చింతకాయల రాజేశ్వరి(వేగురుపల్లి), కనుకుంట్ల స్వామి(వేగురుపల్లి), వేల్పుల రంగయ్య (వెల్ది), తగరపు మల్లేష్ (వెల్ది) ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులతో కోపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ప్రమాణ స్వీకారం చేపట్టారు. నూతన నూతన పాలకవర్గం సభ్యులకు కాంగ్రెస్ నేతలు, రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ, సంఘ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపెల్లి సంపత్ గౌడ్, సర్పంచులు ఎడ్ల సత్యనారాయణ, బుర్ర శ్రీధర్ గౌడ్, వెలిశెట్టి కిషోర్ కళ్యాణి, రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దసాని సులోచన మండల నాయకులు రామిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, గుడాల మహేందర్, బుర్ర శ్రీకాంత్, మాతంగి సహదేవ్, బోల్ల మురళీధర్, కోండ్ర సురేష్, కనకం అశోక్, ఎనగంటి శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, సొసైటీ సీఈవో రవీందర్, అసిస్టెంట్ సీఈవో స్వామి రెడ్డి, రైతులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



పారమిత ఎన్‌ట్రోన్‌మెంట్ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ జ్యోతినగర్‌లోని పారమిత ఎక్స్‌ప్లోరికా పాఠశాలలో విద్యార్థి నాయకుల ఎన్‌ట్రోన్‌మెంట్ వేడుకలు అత్యంత ఘనంగా బుధవారం జరిగాయనీ స్కూల్ యాజ మాన్యం పేర్కొన్నారు.ఇటీవల ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థి ప్రతినిధులు ఈ వేడుకలో అధికారికంగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. నూతన నాయకులను చైర్మన్, డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ఠ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

ఏడుగురికి కారుణ్య నియామక పత్రాలు అందించిన కలెక్టర్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



జిల్లాలో వివిధ శాఖల్లో కారుణ్య నియామకం కింద ఏడుగురికి ఉద్యోగాలు కల్పించినట్లు బుధవారం కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. వివిధ శాఖల్లో ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లుగా, ఇద్దరినీ ఆఫీస్ సబార్డినేట్లుగా నియమించినట్లు పేర్కొన్నారు. వారికి కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలెక్టర్ నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగం పొందిన వారు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ.. తమ కుటుంబాలకు ఆసరాగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఎగువ మా ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే

గంభీరావుపేట, ప్రభాతవార్త:ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ మానేరు ప్రాజెక్ట్ కు వస్తున్న వరద నీటి నేపథ్యంలో నీటి పారుదల, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం, ఎగువ నుంచి వరద తదితర అంశాలపై జిల్లా నీటి పారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి ప్రస్తుతం కూడవెల్లి, పాల్వంచ వాగుల నుంచి ఇన్ ఫ్లో లేదని, ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 2 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి మట్టం 1. 6 టీఎంసీల నీరు ఉందని నీటి పారుదల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. మానేరు ప్రాజెక్ట్ లోకి వరద చేరి పూర్తి స్థాయి నీరు నిండే అవకాశం ఉందని, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ప్రాజెక్ట్ పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ మత్తడి పారితే పోలీస్, రెవెన్యూ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఎస్పీల వెంట సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, ప్రశాంత్, తహసీల్దార్ మారుతి రెడ్డి గ్రామ సర్పంచ్ అర్చన తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికి సంక్షేమ పథకాలు.. అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

-కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనుక్షణం రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గడప గడపకు అందే విధంగా నిరంతర ప్రక్రియ కొనసాగిస్తున్నదని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా తాను నిరంతరం కృషి చేస్తున్నానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో అనేక వార్డులలో గడప గడపకు తిరుగుతూ సంక్షేమం ప్రజల వద్దకే తీసుకెళ్లే ప్రయత్నంలో బాగంగా లక్షలాది రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితుల ఇండ్లకు వెళ్లి అందజేసారు. ఆయన వెంట హుజురాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, సీనియర్ నాయకులు దేశిని కోటి, గూడెపు సారంగపాణి, పొనగంటి మల్లయ్య, ఆరోవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీపతి స్వర్ణలత నరేష్, చంద రాజు, మాచర్ల రాజు, ఒగ్గు రమేష్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ప్రణవ్ వెంట పలు వార్డులలో గడప గడపకు తిరుగుతూ, హుజురాబాద్‌లో 31మంది లబ్దిదారులకు 9లక్షల పైచిలుకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయగా, జమ్మికుంటలో 6, 8, 7లతో పాటు పలు వార్డులలో 22మంది లబ్దిదారులకు 8లక్షల 4వేలు రూపాయల చెక్కులను నేరుగా లబ్దిదారులకు ఇంటికి వెళ్లి ప్రణవ్‌బాబు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు వారి ఇండ్లకు వెళ్లి స్వయంగా వారి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్న సమయంలో పలువురు లబ్దిదారులు బావోద్వేగానికి గురైయ్యారు. ప్రణవ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు ఆర్యోశ్రీతో పాటు కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పటికే నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు అందించడం జరుగుతుందని, అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి అన్ని అమలు చేస్తున్నామని సన్నబియ్యం ఈ ఆగష్టు నెలలో ఒకేమారు మూడు నెలలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ నాయకులు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి, వర్షాలు కురుస్తున్న ఈ తరుణంలో అన్ని వార్డులలో పరిశుభ్రతపై దృష్టి సారించాలని సానిటేషన్‌కు ప్రాధాన్యత కల్పించాలని, సురక్షితమైన మంచినీరు అందించాలని ప్రణవ్‌బాబు అదేశించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాసంక్షేమ కార్యక్రమాలలో ప్రజల కష్టసుఖాలలో నిత్యం భాగస్వామ్యం కావాలని ప్రణవ్ బాబు పిలుపునిచ్చారు. రెండు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం నిధుల బాధ్యత తాను చూసుకుంటానని అంచెల వారిగా అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట న్యాయవాది కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొలుగూరి సదయ్య, దిడ్డి రామ్మోహన్, మహ్మద్ సజ్జు, పూదరి రేణుక శివకుమార్, పొనగంటి మధు, పంతాటి రవీందర్, వైస్ చైర్మన్ అంజలి, సందమల్ల పుణ్య బాబు, సందమల్ల నరేష్, శ్రీనివాస్, మ్యాకల తిరుపతి, తాళ్లపెల్లి రమేష్‌గౌడ్‌లతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆరోవ వార్డులో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ..

జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ హౌసింగ్ బోర్డు కాలనీలో కాంగ్రెస్ పార్టీ నూతన వేదికను నిర్మించి, పార్టీ పతకాన్ని ఎగురవేసారు. జమ్మికుంట 11వ వార్డులో రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న డీలర్ వద్ద పంపిణీ తీరును ఆయన పరిశీలించారు. ఎలక్ట్రానిక్ మిషన్‌పై వేస్తున్న తూకం, ఫింగర్ ప్రింట్ విధానం పరిశీలించి ప్రజలు సన్నబియ్యాన్ని ఏవిధంగా ఆస్వాదిస్తున్న విషయాన్ని ప్రణవ్ బాబు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్, సుంకరి రమేష్, దేశిని కోటి, గూడెపు సారంగపాణి, అధ్యాపకులు మల్లిఖార్జున్, మహేందర్ రెడ్డిలతో పాటు పలువురు కాలనీవాసులు పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమస్యలపై సర్పంచుల ఎకరు...

-- అధికారులు జవాబుదారీగా పని చేయాలి

-- మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలంలోని గ్రామాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల సర్పంచులు అధికారులను కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుదవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేకాధికారి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులకు చదివి వినిపించారు. కాగా సర్పంచులు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, సర్పంచులకు సముచిత గౌరవం ఉండేలా చూడాలన్నారు. గ్రామస్థాయిలో జరిగే వివో సమావేశాలకు సర్పంచులకు సమాచారం ఇవ్వాలని సభ దృష్టికి తీసుకువెళ్ళారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో సర్పంచులకు అవకాశం ఇవ్వాలని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత రహదారులను అభివృద్ధిచేసేందుకు నిధులు కేటాయించాలన్నారు. మిడ్ మానేరు కుడి కాలువ ద్వారా సోమారం, వెన్నంపల్లి, రాంచంద్రాపూర్, ఎలబోతారం, లస్మన్నపల్లి, ఆరెపల్లి తదితర గ్రామాల రైతాంగానికి సాగునీరు అందిచాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ మాట్లాడుతూ... మండల అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే మంత్రి దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామన్నారు. మంత్రి తన తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ పేరు మీద పర్యావరణ పరిరక్షణ కోసం స్టీల్ బ్యాంకును 5 కోట్లతో ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీత, సింగిల్ విండో చైర్మన్లు కొత్త తిరుపతి రెడ్డి, బిల్ల వెంకట రెడ్డి, తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీఓ యాదగిరి నాయక్, ఎంపీఓ బహిరోద్దిన్, ఇరిగేషన్ డీఈ హారిక, ఏఓ వైదేహిరాయ్, ఆర్ అండ్ బి ఏఈ సాయి కృషి, పంచాయితీ రాజ్ శాఖ ఏఈ మజీద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గిరీష్ బాబు, హౌజింగ్ ఏఈ రాజు, ఏపీఎం రాణి, ఏపీఓ తిరుపతి, డీటీ లక్ష్మణ్, హెల్త్ సూపర్‌వైజర్ మంగల ప్రభ, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

గ్రామాలభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి కృషిచేయాలి

వీణవంక, ప్రభాత వార్త:



అధికారులు,సర్పంచుల సమన్వయముతో గ్రామాలభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.బుధవారం వీణవంక మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం మండల ప్రత్యేకాధికారి సల్మాన్ రాజు అధ్యక్షతన జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. వ్యవసాయ సమీక్షలో అధికారి గణేష్ వద్ద రైతు భరోసా,రైతు బీమాకు సంబంధించిన వివరాలు లేక పోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు సామర్థం ప్రకారం అందించాలని సర్పంచులు జడల రమేష్,సంపత్ రెడ్డి,వీరస్వామి,చంద్రముఅలీలు అందించాలని నిలదీశారు.సమీక్ష అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగు,సాగు నీరు ఇబ్బందులు లేకుండా అధికారులు కృషి చేయాలన్నారు.గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు అన్ని గ్రామాల సర్పంచులతో చర్చించి,నీటి పైపులు ధ్వంసమైతే,సరిచేసి సమస్య పరిష్కారాని చేయాలని ఆదేశించాడు. మా మండలం నుండి డిప్యుటేషన్ పై వెళ్లిన వైద్య సిబ్బంది,తిరిగి పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తో ఫోన్లో మాట్లాడారు.ప్రతి విభాగం అధికారులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవి సుధాకర్,తహసిల్దార్ ముద్దసాని రమేష్,సింగిల్ విండో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి ఇంచార్జి ఎం పి ఓ. ప్రభాకర్,గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన,వివిధ స్థాయి అధికారులు ,సర్పంచులు పాల్గొన్నారు.



వర్షాలు సమృద్ధిగా కురవాలని ముదిరాజుల సామూహిక వనభోజనాలు

సైదాపూర్, ప్రభాత వార్త:



ఈ ఏడాది పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్ నినో ప్రభావంతో భారతదేశంలో రుతుపవనాలు మందగించడంతో వర్షాల్లేక రైతులు ఇబ్బందులకు గురవుతుండగా వర్షాలు సమృద్ధిగా కురవాలని సైదాపూర్ మండలంలోని లస్మన్నపల్లి గ్రామ ముదిరాజ్ కులస్తులు బుధవారం సామూహిక వనభోజనాలకు తరలి వెళ్లడం జరిగింది. ముదిరాజ్ కులస్తులందరూ మహిళలు పిల్లాపాపలు వనదేవతలను గద్దెల రూపంలో వేచి వాటికి కొబ్బరికాయలు పూలు, పండ్లు సమర్పించి వర్షాలు కురువాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెసరు కుమారస్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు నెల్లి వినీశ, సైదాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ బైరి రాజు, నాయకులు రేగుల సమ్మయ్య, రేగుల తిరుపతి, రేగుల భూమయ్య, రేగుల చంద్రమొగిలి, రేగుల ఐలయ్య, నెల్లి సాయికృష్ణ, పెసరు తిరుపతి, పెసరు ఆశోక్, నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థి కూతురి జ్ఞాపకార్థం రూ 10వేలు కిరాణా సామాను వితరణ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన ఉయ్యాల కరుణాకర్ గౌడ్ సరస్వతి దంపతులు తమ కుమార్తె కీర్తిశేషులు కుమారి ద్వారక జ్ఞాపకార్థం సాయి ఆశ్రమానికి రూ 10వేలు కిరాణాసామాన్లను వితరణ చేశారు.కిరాణా సామాన్లతో పాటుగా ఆశ్రమంలో ఉన్న దివ్యాంగ విద్యార్థులందరికీ ఒక మాట భోజన వితరణ కూడా చేశారు.కీర్తిశేషులు కుమారి ద్వారక పరమాత్మని సన్నిధిలో ఆమె ఆత్మ ప్రశాంతంగా ఉండాలని, ఉయ్యాల కర్ణాకర్ గౌడ్ కుటుంబానికి, మా మానసిక దివ్యంగ విద్యార్థుల సంఘం తరఫున మా ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తున్నట్టుగా ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు.ఉయ్యాల కర్ణాకర్ గౌడ్ మాట్లాడుతూ నేను ఒక దివ్యంగా విద్యార్థిని తండ్రిగా ఆశ్రమంలో ఉండే దివ్యాంగ విద్యార్థులందరికీ చేయూత నందిస్తానని ఆయన తెలిపారు.

హత్య కేసులో నిందితుని జీవితఖైదీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నరకుడు ప్రణయ్ ను అక్టోబర్ 20,2020 వ సంవత్సరములో అదే గ్రామానికి చెందిన నడ్డూరి అనిల్ హత్య చేయగా,ఈ హత్య పై వాదోపవాదాలు గ్రహించిన కరీంనగర్ సెషన్ కోర్టు నిందితుని జీవిత ఖైదీ విధించినట్లు బుధవారం ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

సింగరేణి అధికారులకు సైబర్ అవగాహన సదస్సు

సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించి, అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన సీపీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలపై ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.ఁసురక్షా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ" ఆగస్టు నెల సైబర్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ విభాగం ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని ఇల్లందు క్లబ్‌లో సింగరేణి హెచఓడీ అధికారులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీ అంబర్ కిషోర్ ఝా సైబర్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, పాల్గొన్న వారితో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సదస్సులో స్టాక్, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఓటీపీ, కేవైసీ మోసాలు, నకిలీ లింకులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డీప్‌ఫేక్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈసారి ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రస్తుతం నమోదవుతున్న సైబర్ నేరాల్లో దాదాపు 30 శాతం ఇన్వెస్ట్‌మెంట్ మోసాలేనని చెప్పారు. కష్టపడి పొదుపు చేసిన



ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది, ఆర్థికంగా స్థిరపడిన వారినే నేరగాళ్లు లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజల వ్యక్తిగత వివరాలు, ఆన్‌లైన్ శోధనలు విశ్లేషించి ఆకర్షణీయమైన ప్రకటనలతో ఉచ్చులోకి దింపుతున్నారని హెచ్చరించారు. బ్యాంక్‌లో డబ్బు ఉండటం మాత్రమే భద్రత కాదని, ఆన్‌లైన్‌లో ప్రతి అడుగులోనూ జాగ్రత్తగా ఉండటమే నిజమైన భద్రత అని స్పష్టం చేశారు. ఎవరైనా ఁఈ విషయం ఎవరికీ చెప్పొద్దు" అని అంటే అది మోసానికి సంకేతమని, వెంటనే కుటుంబ సభ్యులకు లేదా పోలీసులకు తెలపాలని సూచించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేస్తే బ్యాంకు ఖాతాలను నిలిపివేసి నేరగాళ్లను పట్టుకునే అవకాశం పెరుగుతుందన్నారు. సింగరేణి ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం అత్యంత సమయోచితమైనదని తెలిపారు. ఇందులో అందించిన సూచనలను సంస్థ పరిధిలోని ప్రతి ఉద్యోగికి చేరేలా ప్రచారం చేస్తామన్నారు. ఏఐ సాంకేతికత పెరిగినందున ఉన్నతాధికారులు, స్నేహితుల పేరుతో వచ్చే వీడియో, వాయిస్ కాల్స్ నిజానిజాలను నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రతి విభాగంలో సైబర్ భద్రతపై చర్చలు జరపడం ద్వారా మోసాలను నివారించవచ్చని పేర్కొంటూ పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్జల్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రాణా ప్రతాప్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ ఐలు మారుతి, క్రాంతి, సింగరేణి హెచ్ ఓ డీ అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు

చింతకుంట విజయరమణ రావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారుమండల పరిధిలోని గంగారం, ఉషన్నపల్లి గ్రామాల్లో బుధవారం రోజున ఉషన్నపల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 32 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఒకప్పుడు సరైన భవనం లేక, కేవలం 20 మంది విద్యార్థులతో ఉన్న ఉషన్నపల్లి పాఠశాల, నేడు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధుల కృషి వల్ల 56 మంది విద్యార్థులతో కళకళలాడుతుండటం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్యను 75కి పెంచాలని పిలుపునిచ్చారు.పాఠశాలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించేందుకు ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, మండల విద్యాధికారి గ్రామ సర్పంచ్ చొరవతో ఖిసోలార్ విద్యుత్ ప్లాంట్‌ఖి ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ వాడకం పోను మిగిలిన డబ్బులు నేరుగా పాఠశాలఖాతాలోనే జమవుతాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ఆలోచనల మేరకు నియోజకవర్గంలో విద్యా రంగానికి ఇప్పటివరకు 50 కోట్ల పైచిలుకు ఖర్చు చేశామని తెలిపారు. మండలంలో గత 10 ఏళ్లలో పాఠశాల భవనాలకు కోటి రూపాయ లు కూడా ఖర్చు చేయలేదని, కానీ తమ ప్రభుత్వం రెండేళ్లన్నర కాలంలోనే మండలంలో స్కూల్ భవనాలు, కాంపౌండ్ వాల్స్ కోసం 5 నుండి 6 కోట్లు, కస్తూరిబా పాఠశ విస్తరణకు 2.5 కోట్లు మంజూరు చేశామని వివరించారు. అలాగే ముఖ్యమంత్రి ఆశయం మేరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు దసరా నాటికి అల్పాహారం అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. గంగారం టర్నింగ్ మెయిన్ రోడ్డు నుండి ఉషన్నపల్లి గ్రామం నుంచి పందిళ్ల చౌరస్తా వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే శ్రీరాంపూర్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఉషన్నపల్లి ఎస్సీ కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్ సిద్ధం చేసి పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత విద్యా అర్హతలు కలిగిన మెరిట్ ఉపాధ్యాయులు బోధిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం నుండి తప్పించుకోవడానికి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, ఎంఈఓ మహేష్, ఎంపీడీవో సురేందర్, మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్, సర్పంచ్ రేకుల జ్యోతి రఘు, ఉప సర్పంచ్ మేడి అశోక్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనమైన సదయ్య, పాఠశాలప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికై గ్రామసభ

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణంలో జిపిడిపి సంవత్సరం వరకు జరిగే అభివృద్ధి పనులపై ప్లానింగ్ చేయడం జరిగింది.పలు అభివృద్ధి పనులు మీద గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,సర్పంచ్ తొగరు శ్రీనివాస్,వార్డు సభ్యులు నల్లాల లావణ్య,తీగల అశోక్ గౌడ్,బుర్ర పద్మ, పెసరు లచ్చయ్య,ఎండి షహీన్ బేగం,కల్లేపల్లి పోచా



లు,మహేందర్,స్వామి,రంగు రాజ్ కుమార్,బైరా ఎల్లయ్య,పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్, అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

అంగన్‌వాడీ చిన్నారులకు విద్యా సామగ్రి అందజేత

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:బండారి రాజయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా



సామాజిక సేవా కార్యక్ర మంలో భాగంగా ఎల్కల పల్లి అంగన్‌వాడీ కేంద్రం లోని చిన్నారులకు విద్యా సామగ్రిని పంపిణీ చే శారు.బండారి సుజాత ప్రసాద్ ఆధ్వర్యంలో బ్లాక్ బోర్డు పలకలు, స్కూల్ బ్యాగులు, పండ్లను చిన్నారులకు అందజేశారు.ఈ సందర్భంగా చిన్నారుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శప్రాయమని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ తన్నీరు కవిత పాల్గొని నిర్వాహకులనుఅభినందించారు. చిన్నారులు ఆనందంగా విద్యా సామగ్రిని స్వీకరించారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ఆశాజనకమైన ఆదాయం

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి దిగుబడులు, ఆశాజనకమైన ఆదాయం లభిస్తుందని పెద్దపల్లి జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి మండలం తుర్కలామద్దికుంట గ్రామంలో రైతు కీర్తి శ్రీనివాస్ ఆయిల్‌పామ్ తోటలో మొదటి కోతను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ రైతులు ఊహించిన దానికంటే మెరుగైన రాబడులు పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా విరివిగా రాయితీలు, సబ్సిడీలు అందిస్తోందని, రైతులు కేవలం వరి వైపు చూడకుండా స్థిరమైన ఆదాయాన్నిచ్చే ఆయిల్‌పామ్ వైపు మళ్లాలని సూచించారు. అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకునే ఈ పంటలో కూరగాయలు, పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తిని అంతర పంటలుగా వేసి అదనపు రాబడి పొందవచ్చన్నారు. జిల్లా యంత్రాంగం ఒంటరి మహిళా రైతులకు సాగు ఖర్చులు ఉచితంగా భరిస్తూ అండగా నిలుస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ ధర టన్నుకు రూ. 23,488గా ఉందన్నారు. నాలుగో ఏట నుండి దిగుబడి ప్రారంభమై, 7వ సంవత్సరం నాటికి ఎకరాకు 1012 టన్నుల వరకు పెరుగుతుందన్నారు. దీనివల్ల రైతుకు నెలకు రూ. 15,000 నుండి రూ. 20,000 సగటు ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ సీఈఓ కేషు కల్యాంకర్, ఉద్యాన అధికారి రాము, ఫీల్డ్ స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.

ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించిన నేత్రదాత భూమయ్య

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల నివాసి బోడకుంట భూమయ్య మరణించగా, మాజీఉప సర్పంచ్ తీర్థాల కుమార్ నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో, వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య శంకరమ్మ. కుమారులు కోడండ్ల సుధాకర్ గౌతమి.,నవీన్ స్వప్న,. మనుమలు, మనుమరాళ్లు సాహిత్య, అక్షిత,ఋషిక్ వర్మ, అశ్విత్ లకు ఓదెల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, అల్లం సతీష్, సంతోష్, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు క్యాతం వెంకటేశ్వర్లు,మేరుగు సారంగం, కొండ్ర వేణు,జేడి నవీన్ నేత్రదాతకు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.విషాదంలో కూడా నేత్రదానం చేసి సమాజహితం కోరిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్,జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రమోళి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు

వరద కాలువ ఒటి పనులు త్వరగా పూర్తిచేసి తాగు సాగునీరు అందిస్తాం
– చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో అభివృద్ధి ప్రధాన అంశంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రగతి వివరాలను సంబంధిత శాఖ అధికారుల ద్వారా తెలుసుకుంటూ క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహవినియోగాలకు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు అందించామని వివరించారు. మల్లన్నపల్లి, గుమ్లాపూర్ గ్రామాలలో తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నందున ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని, అలాగే ఈ గ్రామాలలో చాలా మంది భూమి ఉండి పట్టాలు లేక వ్యవసాయం చేసుకుంటున్న రైతులు యాప్ ద్వారా యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారని ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పలువురు సర్పంచ్ లు ఆయా గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న జీపీ, వివో బిల్డింగ్ లు, రోడ్లు మంజూరు పూర్తి చేయాలని, అవసరమైన గ్రామాలలో కొత్తవి మంజూరి చేయాలని, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, పేదలకు ఇండ్లు, గృహవినియోగదారులకు గృహజ్యోతి వర్తింపజేయాలనీ కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని, అన్ని పనులకు నిధులు మంజూరి చేశామని పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని వెల్లడించారు. వరద కాలువ నుంచి ఓటీ ల ద్వారా గ్రామాలకు నీళ్లు అందించే పనులు త్వరలో పూర్తి చేసి ప్రజల తాగు నీటికి, రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మెట్ట ప్రాంతాలకు నీరు అందించే వరద కాలువ ఒటి పనులు త్వరగా పూర్తిచేసి తాగు, సాగు మీరు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్ కుమార్, పలు గ్రామాల సర్పంచ్ లు, ఏ ఓ మమత, హార్టికల్చర్ అధికారి స్వాతి, విద్యుత్ ఏఈ లు చంద్రయ్య, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ లక్ష్యంగా టిఆర్ఎస్ పార్టీ ముందడుగు

– టిఆర్ఎస్ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ మ్యాకల తిరుపతి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో చోప్పదండి తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇంచార్జి మ్యాకల తిరుపతి ఆధ్వర్యంలో లో తెలంగాణ రక్షణ సేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ లింగంపల్లి నాగరాజ్ హాజరై ఈనెల 6వ తేదీన సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా జరగబోయే సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున అన్ని వర్గాల నుండి ప్రజలు తరలివచ్చి సంకల్పసభను విజయవంతం చేయాలని వారు అన్నారు. సామాజిక తెలంగాణ సాధించు కోవడమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ కవితక్క నాయకత్వం పనిచేస్తుందని వారు అన్నారు . తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎజెండా పాంచ జన్య పథకాలు ప్రవేశపెట్టి ప్రజా శ్రేయస్సు కొరకు కవితక్క నాయకత్వం ముందుకు వస్తుంది అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏస్టి విబాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు బొడిగే పర్శారాంగౌడ్,జిల్లా సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్, పిట్టల సత్యం,నియోజకవర్గ నాయకులు మ్యాక వినోద్, పుల్ల మహేష్,నియోజకవర్గ మైనారిటీ నాయకులు యం డి బసీరోద్దిన్, నరసయ్య, మండల నాయకులు లంక అజయ్, భోడా రాకేశ్ రెడ్డి,లింగం పేల్లి శ్రీనివాస్, ఖలీద్,భూపతి మహేష్, ఆజీజ్, కైపు, సిరికోండ చందు,శివ,ఒంపీ,కూమార్, శీవ,జగదీష్, శ్రీనివాస్, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుపై గుంతలతో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

పట్టించుకోని అధికారులు

మల్యాల ,ప్రభాతవార్త :



మల్యాల మండలం మ్యాడంపల్లి నుండి రాఘవపట్నం వెళ్లే మార్గంలో గల కల్వర్టుపై గుంతలు ఏర్పడి రాకపోకలకు వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, ఇటీవల కురిసిన భారీ వర్షాల తో కల్వర్టు పై గల రోడ్డుకు ఇరువైపులా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి, ఈ దారిలో కొత్తగా ప్రయాణించే వారికి ఈ గుంతలు అత్యంత ప్రమాదకరంగా మారాయి, అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం ఎటువంటి మరమ్మత్తు చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రమాదాలకు నిలయంగా మారడంతో, స్థానికులే ఈ గుంతల వద్ద ప్రమాద సూచికలా కర్రలను ఏర్పాటు చేశారు, రాత్రి వేళల్లో ఇటువైపు వెళ్లే గ్రామాల ప్రజలకు ఈ కల్వర్టు వద్ద గుంతలు ప్రమాదాలకు గురి చేస్తున్నాయి, ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్వర్టు పై ఏర్పడ్డ గుంతలను మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు శుద్ధ జలనీటి యంత్రం వితరణ చేసిన డబ్ల్యూ. డీ. డబ్ల్యూ.ఎస్.

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధర మండ్లల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం రోజున స్త్రీ అభివృద్ధి సంక్షేమ సంస్థ కరీంనగర్ వారిచే శుద్ధ జలనీటి యంత్రాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఉమెన్ డెవలప్మెంట్ సంక్షేమ సంస్థ ప్రధాన కార్యదర్శి జమునారాణి మాట్లాడుతూ...తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా శుద్ధజల నీటి యంత్రాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత మాట్లాడుతూ డబ్ల్యూ.డి ఓ డబ్ల్యూ సంస్థ తమ పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను అందజేసినందుకు సంస్థను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ.డి ఓ డబ్ల్యూ కరీంనగర్ సంస్థ ప్రధాన కార్యదర్శి జమునారాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత కుమారి, సంస్థ ప్రతినిధులు ప్రవీణ్, కొమురోజు కృష్ణ,ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రఘురాం ఎస్ శ్రీనివాస్, సంపత్ రెడ్డి, లక్ష్మణ్, ఈశ్వర్, రామానుజచారి, కవిత, రాజేశ్వరి, ప్రతిభ,పూర్ణిమ, రేణుక, పద్మలు,లింగయ్య పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



తల్లిపాలు అమృతం లాంటివి

సిడిపిఓ నర్సింగారాణి

రామడుగు, ప్రభాతవార్త:



తల్లిపాలు అమృతం లాంటివని సిడిపిఓ నర్సింగా రాణి అన్నారు. మండలం లోని వెదిర అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ అంజన్ కుమార్ అధ్యక్షతన తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఐసిడిఎస్ సిడిపిఓ నర్సింగరాణి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, ఆరు నెలల తర్వాత నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజన్ కుమార్ ఎంపీడీవో రాజేశ్వరి, సిడిపిఓ నరసింగారాణి, సూపర్వైజర్ రేణుక,ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు సునీత, పద్మ,శ్వేత, విజయ, గౌతమి వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



పిల్లల ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని, పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టించినచొ ఆరోగ్యవంతంగా ఎదుగుతారని చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల లో పురస్కరించుకొని చొప్పదండి పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు అమ్మపాసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే ఎంతో మేలును కలుగజేస్తాయని, ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు, ఆరోగ్యవంతంగా ఉండేందుకు, దృఢంగా ఉండేందుకు, మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలనే పట్టించాలని, అప్పుడే ఆరోగ్యవంతంగా ఎదుగుతారని పేర్కొన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్య రక్షణకు మన తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా పోచమ్మ-ఎల్లమ్మ బోనాల మహోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలో శ్రీ రేణుక మాత గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ-ఎల్లమ్మ బోనాల మహోత్సవం బుధవారం వైభవోపేతంగా జరిగింది. ఈ వేడుకల్లో గౌడ కుల బాంధవులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలతో తరలి వచ్చారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ, ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. అంతకు ముందు బోనాలతో ఊరేగింపు ఘనంగా జరిగింది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో ఎల్.రమాదేవి బోనం ఎత్తుకొని వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం బోనాలను పోచమ్మ, ఎల్లమ్మ తల్లికి సమర్పించుకున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు బత్తిని ఎల్లాగౌడ్, కౌన్సిలర్ వెంగళ



అనిత శ్రీకాంత్ గౌడ్,ముత్తా మహేష్,బాలసాని తిరుపతి,పులి రాజయ్య,విక్కుర్తి అంజయ్య, పొన్నం రవిచంద్ర,సార నర్సయ్య,రాము గౌడ్, భైరగోని రమేష్,మల్లేశం,నేరెళ్ల వినోద్, సంపునూరి శ్రీనివాస్, మధుసూదన్ గౌడ్, రమేష్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, దేవరాజు తదితరులున్నారు.

మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి

- మర్రిగడ్డ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

చందుర్తి ,ప్రభాత వార్త :

మహిళలల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృసి చేస్తుందని.ఆర్థికాభివృద్ధి, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్రప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని, మూడు లక్షల తో ఏర్పాటుచేసిన మంచినీటి శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించి అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గతంలో మహిళా సంఘాల సమావేశాలకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు నిర్మించి వారి కార్యకలాపాలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో వడ్డీ రాయితీలు, రూ.20 లక్షల వరకు రుణాలు బ్యాంకుల ద్వారా భారీ స్థాయిలో రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.57 వేల కోట్ల రుణాలను మహిళా సంఘాల కు అందజేస్తున్నామని వెల్లడించారు. మహిళా సమాఖ్యలు ముందుకు వస్తే రైస్ మిల్లులు, సోలార్ పవర్ ప్రాజెక్టులు, బస్సుల నిర్వహణ వంటి ఆదాయ వనరులు కూడా కల్పించేందుకు



ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా నాణ్యమైన బతుకమ్మ చీరలను అందిస్తోందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల నేతన్నలు నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తున్నామని, రెండో విడత చీరల తయారీ కూడా కొనసాగుతోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో మహిళలు, రైతులు, పేదలకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, పేదలకు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.మర్రిగడ్డ గ్రామంలో స్కూల్ భవనాలు, అంగన్వాడీ కేంద్రం, గ్రామ రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పల్లె దవాఖాన, బోరు బావి, మహిళా సంఘానికి మరో భవనం నిర్మాణం వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు..తెలంగాణ రాష్ట్రంలో కరువు రావాలని గత పది సంవత్సరాలు పరిపాలన చేసిన వారు కోరుకుంటున్నారని విమర్శించారు.. మొన్నటి రోజున వేములవాడ భీమేశ్వర స్వామివారి సన్నిధిలో. కొండగట్టు అంజనేయ స్వామి ఆలయంలో మన ప్రాంతం లో వర్షాలు సమృద్ధిగా కురవాలని ముగ్గురు మంత్రుల తో కలసి వరుణ యాగం నిర్వహించడం జరిగిందని ఆ దేవుడు కరుణించి గత నాలుగు రోజులుగా వర్షాలు కురిసేలా



చేశారని పేర్కొన్నారు..వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి రాజన్న ఆలయ అభివృద్ధి, రహదారుల విస్తరణ, వంతెనల నిర్మాణం తదితర పనులకు భారీ నిధులు తీసుకొచ్చామని, రాబోయే రోజుల్లో కూడా గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని విప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దూది మనిషా శ్రీనివాసరెడ్డి. ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి సర్పంచులు బొజ్జ మల్లేశం. దేవరాజు. చిలకబాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ తాసిల్దార్ భూపతి. ఎంపీడీవో రాద. ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య. సూపర్వైజర్ శంకరమ్మ. ఐకెపి ఎపిఎం కళ్యాణి అది జడ్పిటిసి నాగం కుమార్ నాయకులు చింతపంటి రామస్వామి ధర్మపురి శ్రీనివాస్. సంతపురి బాలు. బాణాల రవీందర్ రెడ్డి. ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉద్యోగులకు కనీస పెన్షన్ అమలు చేయాలి

బోయిన్ పల్లి,ప్రభాతవార్త :



మాజీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పెన్షన్స్ స్కీం ప్రావిడెంట్ ఫండ్ పెంచాలని కోరుతూ కరీంనగర్ రీజియన్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మాజీ ఉద్యోగుల కు న్యాయమైన డిమాండ్ లు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వంగా వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ గడప కోటేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి ,సురభి శంకరయ్య రాములు,చాడ నరసింహులు,జనార్ధన్, మల్లయ్య , ఇస్లాం ,పాషా, చారి సాంబయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

రోడ్డు పనులకు మోక్షం ఎప్పుడో

అధ్వానంగా మారిన మర్ల పేట , బావుపేట రోడ్డు

బోయిన్ పల్లి ,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండలంలోని మర్లపేట నుండి బావు పేట వెళ్ళు రహదారి అద్వానంగా మారిందని గత కొన్ని సంవత్సరాలు గా యువత సామాజిక మాధ్యమాల లో ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడం వల్ల మరింత అద్వానం గా మారి రోడ్డుపై వెళ్లాలంటేనే భయం వేసే పరిస్థితి ఏర్పడుతుం దని వాహనదారులు వాపోతున్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు నిరక్ష్యం వీడి రహదారి మరమ్మత్తులు నిర్వహించి నూతన రహదారి కోసం ప్రభుతం కృషి చేయాలని అని పలువురు పేర్కొన్నారు.

వేములవాడ వార్త

రక్తపోటు నియంత్రణలో భాగస్వామ్యులు కావాలి

వేములవాడ, ప్రభాతవార్త:



రక్తపోటు నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, చీర్లవంచ సర్పంచ్ కిరణ్మయి అన్నారు. వేములవాడ మండలంలోని చీర్లవంచ గ్రామంలో డిప్లమా ఇన్ హెల్త్ ప్రమోషన్ అండ్ ఎడ్యూకేషన్ శిక్షణార్థి సరోజన ఆధ్వర్యంలో హైపర్ టెన్షన్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అధిక రక్తపోటు నిశ్శబ్దంగా శరీరాన్ని దెబ్బ తీసే వ్యాధి అని, 30 సంవత్సరాలు దాటిన వారు క్రమం తప్పకుండా రక్తపోటును పరీక్షించుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ఉప్పు వినియోగాన్ని తగ్గించడం, ప్రతి రోజూ వ్యాయామం చేయడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం ద్వారా రక్తపోటును నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, కార్యదర్శి నీరజ, సూపర్ వైజర్ కవిత, డిడిఎం కార్తీక్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులున్నారు.

మాట తప్పని సర్పంచ్..

ఆడపిల్ల పెళ్లికి రూ.5,000 ఆర్థిక కానుక

వేములవాడ రూరల్ ,ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట్ గ్రామ సర్పంచ్ జంకే మధు తనదైన శైలిలో ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలలో ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆయన తన సొంత నిధుల నుంచి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కానుకగా అందిస్తున్నారు.ఇటీవల గ్రామానికి చెందిన అర్హులైన కుటుంబాలకు ఈ ఆర్థిక సాయాన్ని స్వయంగా అందజేసి, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. కుమార్తెల వివాహ సమయానికి ఈ సాయం అందించడం వల్ల ఆయా కుటుంబాలకు ఎంతగానో ఊరట లభిస్తోంది.హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు:పదవిలోకి వచ్చాక ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న సర్పంచ్ జంకే మధును హన్మాజిపేట్ గ్రామ ప్రజలు తీవ్రంగా అభినందిస్తున్నారు. రూపాయి రూపాయి కూడబెట్టుకుని పెళ్లిళ్లు చేసే పేద కుటుంబాలకు ఈ కానుక ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ప్రజాప్రతినిధి ఇలాగే ప్రజలకు అండగా ఉండాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు

బోయిన్‌పల్లి,ప్రభాత వార్త :

సురక్ష తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ ఎన్.రమాకాంత్ బోయినపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరికీ తెలియజేయకూడదని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని,అనుమానాస్పద లింకులు లేదా సందేశాలను తెరవవద్దని విద్యార్థులకు వివరించారు.అలాగే సైబర్ నేరాల బారిన పడినట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని మరియు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మంథనిలో ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు

-మొక్కులు చెల్లించుకున్న భక్తులు

మంథని ప్రభాతవార్త:



గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగపుత్ర బెస్తలు బుధవారం అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుపుకున్నారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిలో శ్రీ గంగామాత విగ్రహాన్ని ఉంచి కొబ్బరి కాయ కొట్టి గంగమ్మ తల్లి బోనాల వేడుకను ప్రారంభించారు. గంగాపుత్ర బెస్తలు తమ సంప్రదాయ వృత్తి అయిన చేపలు పట్టే పెద్ద వలన అందంగా ఆలంకరించి ప్రదర్శిస్తుండగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ర్యాలీగా గోదావరి వరకు తరలి వెళ్లారు. ర్యాలీలో భాగంగా ప్రధాన రస్తాలో డీజే సౌండ్స్‌తో పాటు సంప్రదాయల నృత్యాలు చేయడంతో పాటు చేపలు పట్టే విధానాలను ప్రదర్శించారు. అదే విధంగా డప్పు కళాకారులతో సైతం ప్రత్యేక నృత్యాలు చేశారు. గంగపుత్ర బెస్తలు నిర్వహించిన బోనాల వేడుకలను పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆనంతరం గోదావరి తీరం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దెపై గంగమ్మ తల్లి, గౌరమ్మ, మత్స్యగిరింద్ర, చేప, తాబేలు ప్రతిమలను పెట్టి వివిధ రకాల పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా పూజించారు. ఆనంతరం గంగ, గౌరమ్మలతో పాటు మత్స్యగిరింద, చేప, తాబేలు ప్రతిమలను గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన బోనాలను గంగాపుత్రులు ప్రసాదంగా స్వీకరించడంతో పాటు సహపంక్తి భోజనాలు చేశారు. గంగమ్మ తల్లి బోనాల వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, చల్లా నారాయణరెడ్డిలు పాల్గొని బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంగమ్మ తల్లి బోనాల వేడుకలు ఇంత పెద్ద ఎత్తున జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు, గంగమ్మ తల్లి దీవేనలు మంథని ప్రాంత ప్రజలపై, గంగపుత్రులు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం నాయక గంధం వెంకటస్వామి, అంకరి ప్రకాశ్, అంబటి సతీష్, బోయిని నారాయణ, అంబటి శ్రీనివాస్, గట్టయ్య, సొళ్ల స్వామి, అటికేటి నరేష్, అంకరి శివమురళి, అటికేటి కోటేష్, మోసం నర్సయ్య, జీడుల రాజేందర్, మోసం శంకర్‌లు పాల్గొన్నారు.

తల్లి పాలు తాగడం వల్ల పిల్లలు ఆరోగ్యం

లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి

లక్కారం అంగన్వాడీ కేంద్రం 2లో తల్లిపాల వారోత్సవాలు

ముత్తారం, ప్రభాతవార్త: పసి పిల్లలు తల్లి పాలు తాగడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారని లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి అన్నారు. బుధవారం ముత్తారం మండలం లక్కారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 2లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి బిడ్డకు పుట్టినప్పటి నుండి తల్లి పాలు తప్పనిసరిగా పట్టాలని, దీనివల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. తల్లులు మూఢనమ్మకాలు వీడి బిడ్డలకు క్రమం తప్పకుండా పాలు ఇవ్వాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల



ద్వారా అందించే పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి తల్లి పాలే ముఖ్యమైన ఆధారమని చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రుక్మిణి, గర్భిణులు, పిల్లల తల్లులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లాంగ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

రామగిరి ప్రభాతవార్త: నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్య నారాయణ అన్నారు.వారు బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించి, భద్రత పై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.తదుపరి వారు గనిలోనికి వెళ్లి పాత లాంగ్ వాల్ పనులను, నూతన ప్యానల్ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు భద్రత తో నిర్దేశించిన సమయంలో పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని



పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.వారితో పాటు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, రామగుండం2 ఏరియా జనరల్ మేనేజర్ టి.లక్ష్మీ పతి గౌడ్, ఏరియా ఇంజినీర్ వి.దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, మేనేజర్ పెంచలయ్య, సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

డివిజన్ పాస్టర్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని డివిజన్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుగా పాస్టర్ కాంపల్లి దాస్ ఎన్నికయ్యారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామంలోని సెనగోగు ప్రార్థన మందిరంలో మంథని డివిజన్ లోని పాస్టర్లు సమావేశమై బ్యాలేట్ ద్వారా ఎన్నికల నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా పాస్టర్ కాలువల సామ్యూల్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ జాన్ పాల్, సహాయ కార్యదర్శిగా పాస్టర్ సిరిపురం అబ్రహం, కోశాధికారిగా పాస్టర్ సాత్విక్, కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ ఎలీషా, పాస్టర్ దూడ మహేష్ లు ఎన్నికైయ్యారు. ఈ సమావేశంలో మంథని డివిజన్ లోని పాస్టర్లు తదితరులు.

అమ్మ వారి బోనం వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్ ఆపరేషన్స్

రామగిరి ప్రభాతవార్త



అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో శక్తి మాత, అడ్రియాల పోచమ్మ అమ్మ వార్లకు బుధవారం బోనాలను సమర్పించే వేడుకల్లో డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి.సూర్య నారాయణ పాల్గొని బోనం సమర్పించడం జరి గింది.అలాగే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారితోపాటు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వ రరావు, రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, రామగుండం 2 ఏరియా జనరల్ మేనేజర్ టి.లక్ష్మీపతి గౌడ్, ఏరియా ఇంజినీర్ వి.దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురామ్, మేనేజర్ పెంచలయ్య, సంక్షేమ అధికారి మధు, పిట్ సెక్రెటరీలు గంగాధర్, కొమురయ్య, లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

మంథని వార్త



మాత శిశు సేవలను సద్వినియోగం చేసుకోండి

-మంథని ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ రాజశేఖర్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:



మంథని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం గైనకాలజిస్ట్ డాక్టర్ మామిడిపల్లి స్రవంతి, అనస్థీషియా స్పెషలిస్ట్ గుంట మోనిక, చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ చిలకలపల్లి నరేష్ ఆధ్వర్యంలో 2 సిజిరియన్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించారు . గర్భిణీ లకు బాబు,పాపకు జన్మించారని తల్లి,బిడ్డలు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు.ఈ సుందర్భంగా హాస్పిటల్ సూపరిండెంట్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రెగ్యులర్ డాక్టర్ లను ఈ ఆసుపత్రి లో నియమించడం జరిగిందని తద్వారా మంథని ప్రాంత గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్ లకు దీటుగా మంథనిలో వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ శఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏమైనా సమస్యలు ఉన్నచో నేరుగా సూపర్డెంట్ డాక్టర్ నీ సంప్రదించాలని లేదా ఈ ఫోన్ నెంబర్ కు 9885808589 తెలుపలని అయన కోరారు.

గౌరమ్మ స్మృతి గీతాలు ఆవిష్కరణ

మంథని ప్రభాతవార్త:



మంథని మాజీ ఉపసర్పంచ్ హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ మాతృమూర్తి ఇనుముల గౌరమ్మ స్మృతిగా బుధవారం స్మృతి గీతాలు ఆడియో రికార్డును ఆవిష్కరించారు. గౌరమ్మ దశదినకర్మ సందర్భంగా స్థానిక శ్రీ మహాలక్ష్మి మ్మ ఫంక్షన్ హాల్లో చేసిన కార్యక్రమంలో ఈ స్మృతి గీతాల ఆడియో ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాది సతీష్ 18నెలల కాలంలోనే తల్లిదండ్రులను కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. తల్లిదండ్రులు లేని లోటు ఎవరు పూడ్చలేరన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్లా నారాయణరెడ్డి తోపాటు పలువు నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడి పాఠశాలలో అన్నప్రాసన

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం మల్లేపల్లి గ్రామంలో బుధవారం అంగన్వాడి స్కూలులో సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ పిల్లలకు అన్న ప్రాస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారులను అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్య దర్శి రవి, ఆశా వర్కర్ జ్యోతి, సి ఎ మమతతో పాటు బాలింతలు పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఉద్యాన పంటల సాగుతో అధిక లాభాలు

ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ

గొల్లపల్లి, ఆగస్టు 5 (ప్రభాతవార్త):



రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందవచ్చని ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ తెలిపారు.బుధవారం మండలంలోని రంగధామునిపల్లి గ్రామంలో రైతు గడ్డం తిరుపతి రెడ్డి సాగు చేస్తున్న చామంతి పూల తోటను స్థానిక సర్పంచ్ జెల్ల అఖిల అనిల్‌తో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నిర్వహణ, దిగుబడి, మార్కెట్ అవకాశాలపై రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. ముఖ్యంగా చామంతి వంటి పూల సాగు, వివిధ రకాల కూరగాయల సాగు, ఆయిల్ పామ్‌తో పాటు ఇతర ప్రత్యామ్నాయ ఉద్యాన పంటలను సాగు చేయాలని సూచించారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం, శాస్త్రీయ సాగు విధానాలను పాటించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గి మంచి లాభాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఉద్యానశాఖ ఆధ్వర్యంలో పండ్లు, పూలు, కూరగాయల సాగు చేసే రైతులకు వివిధ పథకాల ద్వారా సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని, అర్హులైన రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జెల్ల అఖిల అనిల్, ఏఈవో గంగాధర్, రైతులు గడ్డం తిరుపతి రెడ్డి, స్వామి రెడ్డి, ముస్కు కమలాకర్ రెడ్డి, బండ్ల గంగయ్య, ఉద్యానశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్లూరి రవీందర్‌కు జాతీయ ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డు

ధర్మపురి,ప్రభాతవార్త:



టీవీ ఛానల్ రిపోర్టర్‌గా కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ధర్మపురికి చెందిన వడ్లూరి రవీందర్ జాతీయ ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డు కు ఎంపికయ్యారు.ధర్మపురి నియోజకవర్గ పరిధిలో టీవీ5 న్యూస్ ఛానల్ జర్నలిస్టుగా రవీందర్ కొనసాగుతున్నారు.ఇటీవల కర్ణాటక మీడియా అకాడమీ బెంగుళూరు, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ ఫోటో జర్నలిస్ట్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించారు. ఇట్టి కాంపిటీషన్ కు రవీందర్ వుడెన్ బ్రైడ్ బటర్ ప్లై ఫోటో ను పంపించారు. తాను పంపిన ఫోటోతో జాతీయ ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డుకు ఎంపికయ్యారు.బెంగళూరులో నిర్వహించిన జర్నలిస్ట్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో కర్ణాటక ఇరిగేషన్ శాఖ మంత్రి రామలింగారెడ్డి, కర్ణాటక సమాచార శాఖ కమిషనర్ మమత, మీడియా అకాడమీ చైర్పర్సన్ అయేషా ఖాన్ ల చేతులమీదుగా రవీందర్‌కు నెమెంతోపాటు ధ్రువపత్రాన్ని అందించారు.

భూ భారతి రీ సర్వే ప్రారంభం

పెగడపల్లి, ప్రభాతవార్త:



భూ భారతిభూ సర్వే కార్యక్రమంలో భాగంగా పెగడపల్లి మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో బుధవారం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ రైతుల సమక్షంలో రీ సర్వే ప్రక్రియను ప్రారంభించి, భూ రికార్డులను కచ్చితత్వంతో నమోదు చేయడంతో పాటు భూ వివాదాల పరిష్కారానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తాసిల్దార్ గిరి తెలిపారు. సర్వే ప్రక్రియలో రైతులు పూర్తి సహకారం అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్. గిరి, డీఐ దేవ్‌రావు, ల్యాగలమర్రి గ్రామ సర్పంచ్ రవి, ఎల్లాపూర్ గ్రామ సర్పంచ్ రాజేశం, మండల గిర్దావర్ శ్రీనివాస్, మండల సర్వేయర్, జిపిఓ మహమ్మద్ సదుల్లా , రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

గొల్లపల్లి, ఆగస్టు 5 (ప్రభాతవార్త):



తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీంనగర్, గొల్లపల్లి అంగన్వాడి సెక్టార్ల పరిధిలోని రాఘవపట్నం, ఇస్రాజ్‌పల్లె, అగ్గిమల్ల అంగన్వాడి కేంద్రాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తల్లిపాలు శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో అవసరమని, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని స్థానిక సర్పంచులు వివరించారు. తొలి ఆరు నెలల పాటు శిశువులకు తల్లిపాలు మాత్రమే అందించాలని తల్లులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాఘవపట్నం, అగ్గిమల్ల సర్పంచులు కాసారపు భవాని అరవింద్ గౌడ్, కంకణాల వసంత లక్ష్మణ్, అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి, జానకి, జీపీవో కిషన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్వాడి టీచర్లు బోయిని పద్మ,పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో పాటు ఈత చెట్లు పెంపకాన్ని ప్రోత్సహించాలి

పెగడపల్లి, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణతో పాటు ఈత చెట్ల



పెంపకాన్ని ప్రోత్సహించాలని లింగాపూర్ సర్పంచ్ కాసెట్టి వీరేశం పేర్కొన్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో గౌడ సంఘం, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో ఈత మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశెట్టి వీరేశం, ఎక్సైజ్ ఎస్ఐ స్వప్న, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గౌడ సంఘం అధ్యక్షుడు ఆరే మహేష్, ఉపాధ్యక్షుడు నారాయణ గౌడ్, పరుశురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మపురి విద్యార్థి ఎంపిక

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ముస్కు విశాల్ జావెలిన్ త్రో విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్షిప్ అండర్ 16 విభాగంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో విశాల్ జావెలిన్ త్రో విభాగంలో మొదటి స్థానంలో నిలిచి,రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యాడు. ఈనెల 7న హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుండగా సదరు విద్యార్థి విశాల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు.



ధర్మపురి వార్త

రాష్ట్రస్థాయి పోటీలకు ప్రజ్ఞ స్కూల్ విద్యార్థులు ఎంపిక

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గార మండలం ప్రజ్ఞ యుపిఎస్ విద్యార్థులు ముత్యాల విధిష పటేల్ , విరాట్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అండర్ 8 అండర్ 6 విభాగాల్లో 60ఎం పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఏలేటి ముత్తయ్య రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు కరస్పాం డెంట్స్ ప్రమోద్ కుమార్ మల్లేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈనెల 7, 8 తేదీల్లో జే ఎన్ ఎస్ స్టేడియం హనుమ కొండలో పాల్గొననున్నట్లు తెలిపారు.

అంగన్వాడి రిజర్వేషన్ మార్చాలి

ఉపసర్పంచ్ చెవుల తిరుపతి



గొల్లపల్లి, ఆగస్టు 5 (ప్రభాతవార్త):

మండలంలోని అబ్బాపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రానికి ఎస్టీ రిజర్వేషన్ కేటాయించడాన్ని మార్చాలని గ్రామ ఉపసర్పంచ్ చెవుల తిరుపతి ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడి నియామక ప్రక్రియలో భాగంగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో అబ్బాపూర్ గ్రామానికి ఎస్టీ రిజర్వేషన్ కేటాయించారని, అయితే గ్రామంలో ఎస్టీ వర్గానికి చెందిన అభ్యర్థులు లేకపోవడంతో ఆ పోస్టు భర్తీ కాకుండా మళ్లీ నోటిఫికేషన్ వచ్చే వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.గ్రామంలో ఎస్టీ జనాభా లేని నేపథ్యంలో రిజర్వేషన్ కేటాయింపులో అధికారుల తప్పిదం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన మహిళలకు ఉపాధి అవకాశం కల్పించేలా ఎస్టీ రిజర్వేషన్‌ను తొలగించి, గ్రామంలో ఉన్న బీసీ లేదా ఎస్సీ, ఓసి వర్గాలకు రిజర్వేషన్ మార్చాలని సంబంధిత అధికారులను, ప్రభుత్వాన్ని ఉపసర్పంచ్ చెవుల తిరుపతి విజ్ఞప్తి చేశారు.

అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి మండలం నాగారం గ్రామం తో పాటు ధర్మపురి పట్టణంలోని ఎస్సీ కాలనీలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు. నాగారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుమల లక్ష్మణ్ హాజరై, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ధర్మపురి పట్టణంలోని నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు గర్భిణీలకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సత్యమ్మ,మాధవి పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, లయన్స్ క్లబ్ బాధ్యులు పైడి మారుతి, జనార్ధన్ సిండే, అప్పాల రాజలింగం,డా. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఇనుముల గౌరమ్మకు ఘనంగా నివాళులు

మంథని ప్రభాతవార్త: మంథని మాజీ ఉపసర్పంచ్ హైకోర్టు న్యాయవాది మాతృమూర్తి ఇనుముల గౌరమ్మకు బుధవారం మంథనిలో ఘనంగా నివాళులు అర్పించారు. గౌరమ్మ దశదినకర్మలో భాగంగా స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహోందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి, చందుపట్ల సునీల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

బడి మానేసిన పిల్లలను తిరిగి విద్యాభ్యాసానికి చేరువ చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

చిన్నారుల రక్షణ కోసం జిల్లాను 3 విభాగాలుగా విభజించి పర్యవేక్షణ

సీసీఐ హోమ్‌లలో వసతులపై కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో చదువు మధ్యలోనే ఆపేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమీకృత బాలల సంరక్షణ పథకం (ఐసీపీఎస్) అమలు సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా అనాథలు, దివ్యాంగులు, మానసిక వైకల్యం ఉన్న పిల్లల డేటాను సేకరించి వారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలన్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి మధ్య బడి మానేసిన బాలబాలికలను తిరిగి చదువుకు చేరువ చేయడంతో పాటు, 10వ తరగతి పూర్తయిన వారికి అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కేంద్రాల ద్వారా ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు వివరాలు సేకరించాలని అధికారులను కోరారు. బాలల రక్షణకు ఎక్కడ విఘాతం కలిగినా వెంటనే స్పందించేలా జిల్లాను 3 విభాగాలుగా వర్గీకరించి ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీసీఐ బాలల గృహాల్లో సౌకర్యాలు, సంరక్షణ విషయంలో రాజీ పడేది లేదని హెచ్చరించారు. సీడబ్ల్యూసీ, జేజేబీ కేసుల పరిష్కారం, ఫోస్టర్ కేర్, స్పాన్సర్‌షిప్, అదృశ్యమైన పిల్లల కేసుల నమోదుపై పర్యవేక్షించారు. అధికారులు ఆన్‌లైన్ యాప్‌లలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రభుత్వ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి మండలంలో బాలల హక్కుల పరిరక్షణను నిరంతరం చూడాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి తాగునీరు.. ప్రతి పాఠశాలకు మౌలిక వసతులు

సుల్తానాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు





సుల్తానాబాద్, ప్రభాతవార్త: గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్‌రావు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.సమావేశంలో సర్పంచులు గ్రామాల్లో తాగునీటి సమస్యలు, అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలంలోని రైతులకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా సకాలంలో సాగునీరు అందించేందుకు విస్తృతంగా పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. దశాబ్దాలుగా పూడికతో నిండిపోయిన కాలువలను జేసీబీలతో శుభ్రం చేసి దాదాపు రెండు వేల ఎకరాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో రూ.50 కోట్లతో వాష్‌రూమ్‌లు, ప్రహరీ గోడలు, తాగునీటి వసతి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కొనసాగుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పాఠశాలల్లో అవసరమైన వసతుల కోసం సర్పంచులు ఎంఈవో, ఎంపీడీవోలకు ప్రతిపాదనలు అందజేయాలని, వాటి పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, తహసీల్దార్ బషీరుద్దీన్, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ కొట్టు..పెసరకాయ చేత పట్టు..

ప్రధాని మోదీ ఆశయాలు నేరవేరుతున్నాయి..



జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

సమాజంలో రోజు రోజుకు ఎన్నో ఊహించనటువంటి జీవన విధానాలు చోటుచేసుకుంటున్నాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలలో పట్టణాలలో రోజు రోజుకు పెనుమార్పులు తలెత్తుతుండగా, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం దేశ రాజధాని మొదలుకుని పల్లెల్లోకి వచ్చి చేరింది అంటే అతిశయోక్తి కాదు. పల్లెల్లో సాంకేతిక రంగంలో ముఖ్యంగా డిజిటలైజేషన్‌లో గ్రామీణ ప్రాంత ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే ఆర్థిక లావాదేవిలలో.. నగదు బదలాయింపులకు బదులు, క్యూఆర్‌కోడ్ సహాకారంతో అన్ని రంగాలలో మానిట్రాన్‌క్షన్ 60శాతం దాటిపోయిందని ఈ సంఘటన చూస్తేనే విద్యావంతులు విస్మృతపోతున్నారు. ఈ కాలం పిల్లలకు నిత్యవసర వస్తువులు ఎక్కడ లభిస్తాయంటే మార్ట్‌లలో లభిస్తాయని ఒక ఆపోహ. గ్రామాలలో రైతులు చిరుధాన్యాలైన పెసరుకాయ, బబ్బెరు, పల్లి, కంది, దోస, బుడంకాయ, మొక్కజొన్న అనేక రకాలైన చిరుధాన్యాలు పండిస్తుంటారు. అలాంటిది పూర్వం పల్లె ప్రజలు మొదలుకుని పట్టణాల వరకు రైతులు పండించే పచ్చి పెసరుకాయ, బబ్బెరకాయ, పల్లికాయ, వేరుశెనగ, మంచిశెనగ లాంటి పండిన పంటలను నేరుగా కడుపునిండ బుజించి, ఆరోగ్యంగా బిపి, షుగర్‌లాంటి రోగాలు లేకుండా వంద సంవత్సరాలు జీవించేవారు అలాంటిది ఇప్పుడున్న యువతకు పెసర్లు, పెసరపప్పు, హోటల్‌లో పెసరట్టు మాత్రమే తెలుసు. పచ్చి పెసరుకాయ గీరుకుతుంటారని ఇప్పటి తరానికి తెలియకుండా పోయింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాంధీచౌక్ కూరగాయాల మార్కెట్‌లో రైతులు చాలా కాలంగా తినుబండరాలు, పండ్ల దుకాణాలు, పెద్ద పెద్ద మాల్స్ ఎక్కడైన క్యూఆర్ కోడ్స్‌తో భారత ప్రధాని కలలుకన్న ఆర్థికపరమైన ఆన్‌లైన్ డిజిటలైజేషన్‌లో ఆర్థిక లావాదేవిలు జరుగుతున్నాయి. చివరకు బుధవారం స్థానిక గాంధీచౌక్ వద్ద ఒక మహిళ రైతు పచ్చి పెసరుకాయ చేను నుండి తెంపుకవచ్చి మార్కెట్‌లో రోడ్డుపై పెసరుకాయ పెట్టి దాని మధ్యలో క్యూఆర్‌కోడ్ బోర్డు పెట్టి 20కిలోల పెసరకాయ ఆన్‌లైన్ లావాదేవిలలో అమ్మడం చూపరులను ఎంతగానో ఆశ్చర్యపర్చింది. అక్షర పరిజ్ఞానం లేని మహిళ రైతు భారత ప్రభుత్వం కంటున్న కలలకు ప్రతిరూపకంగా ఆన్‌లైన్ డిజిటలైజేషన్‌లో పెసరుకాయ అమ్ముతుంది అంటే భారత ప్రధాని మోది కలలు అక్షర రూపం దాల్చుతుందని చెప్పవచ్చు. మహిళ రైతు ఎవరు అడిగిన క్యూఆర్‌కోడ్ ద్వారా 100 రూపాయలు కొట్టు.. కిలో పెసరుకాయ పట్టు అంటూ చందనంగా మారిపోయింది.

ప్రమాదకరంగా మారిన

ఖమ్మంపల్లి వంతెన రోడ్డు

- భయాందోళన వ్యక్తం చేస్తున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త:



పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను కలుపుతూ ముత్తారం మండలం ఖమ్మంపల్లి వద్ద మానేరుపై నిర్మించిన వంతెన రోడ్డు ప్రమాదకరంగా మారింది. గత నాలుగేళ్ల క్రితం పూర్తయిన ప్రారంభించబడ్డ ఈ వంతెనపై ప్రస్తుతం రోడ్డు ఒక ప్రదేశం వద్ద రోడ్డుకు మధ్యలో ధ్వంసం అయ్యి రాళ్లు తేలింది. ఈ వంతెన రోడ్డుపై రోజూ వందలాది వాహనాలు రాకపోకలు జరుగుతుంటాయి. మంథని నుంచి ఖమ్మంపల్లి, తాడిచర్ల, మల్లారం, పెద్దతుండ్ల మీదుగా భూపాలపల్లి వరకు రోజూ రాకపోకలు కొనసాగిస్తుంటారు. అయితే ప్రమాదంతో వంతెనపై రోడ్డు ధ్వంసం అవ్వడంతో వాహనదారులు రాకపోకలు కొనసాగించే సమయంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళలో అయితే ధ్వంసం అయిన రోడ్డు వద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు సైతం లేకపోలేదు. అయినప్పటికీ అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంపై వాహనదారులు మండిపడుతున్నారు. ప్రమాదం జరిగితే గానీ పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ధ్వంసమైన రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

సోలార్ ప్లాంట్, గ్రంథాలయ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:





సోలార్ ప్లాంట్, నూతన గ్రంథాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలోని సోలార్ విద్యుత్ ప్లాంట్ సబ్‌స్టేషన్‌ను, పెద్దపల్లి పట్టణంలోని నూతన గ్రంథాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. రాఘవపూర్ సోలార్ ప్లాంట్ సబ్‌స్టేషన్ వద్ద ఉన్న మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, వచ్చే 15 రోజుల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి ప్రాజెక్టును వినియోగంలోకి తేవాలన్నారు. నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. మంజూరైన నిధుల పరిమితుల్లో నాణ్యతతో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి మౌలిక సదుపాయాలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని నిరంతరం పర్యవేక్షించే అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.సి.ఓ మాల, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

ఎం.జె.పి. బాలికల పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం

53 మంది విద్యార్థినులకు పరీక్షలు, ఆరోగ్యంపై అవగాహన



కమలాపూర్: ప్రభాత వార్త.విద్యార్థినుల ఆరోగ్యాన్ని పరిరక్షి ంచే లక్ష ్యంతో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఎం.జె.పి. బాలికల పాఠశాల లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ వైద్యాధికారి డా. నాగరాజు గారి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. శిబిరంలో మొత్తం 53 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.విద్యార్థినులకు మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు, హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు చేయడంతో పాటు సాధారణ ఆరోగ్య తనిఖీలు చేశారు. పరీక్షల్లో సమస్యలు ఉన్న విద్యార్థినులకు ఉచితంగా మందులు అందించి, తదుపరి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థినులకు హెచ్.పి.వి టీకా ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత గురించి వివరించారు. ముఖ్యంగా దోమల నివారణ చర్యలు, సీజనల్ వ్యాధుల లక్షణాలు, నివారణ మార్గాలు పై అవగాహన కల్పించారు. “పరిశుభ్రమైన తాగునీరు తాగడం, ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా మూడటం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధులను నివారించవచ్చు“ అని వైద్యులు సూచించారు. బాలికలు చిన్న వయసు నుండే ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, పోషకాహారం తీసుకోవాలని సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డా. అరుణ్, హెచ్.ఈ.ఓ రవీందర్, హెచ్.వి అమృత, టీబీ నోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్లు రవీందర్, రాము, గోవర్ధన్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య, స్టాఫ్ నర్స్ అనిత తదితరులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపింది.

జమ్మికుంట డిగ్రీ కాలేజీలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.రమేష్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



విద్యార్థులు ఇష్టపడి బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా ఎదగాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.రమేష్ అన్నారు. బుధవారం కళా శాలలో సురక్ష మల్టీస్పె షాలిటీ హస్పిటల్స్ యాజ మాన్యం డా.కె. తిరుపతి, డా. కె. స్వర్ణలత గ సహ కారంతో ప్రిన్సిపాల్ ప్రొఫె సర్ బి.రమేష్ అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలన్నారు. ఈ మధ్యాహ్న భోజన పథకం వరుసగా మూడవ సంవత్సరం కొనసాగించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గత రెండు సంవత్సరాలలో బచ్చు భాస్కర్, శ్రీరామా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం డా.రాము, డా. శ్రీవాణి, డా. శ్రీనివాస్, డా. రాణి సహకారం అందించారని, వారికి కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా క్లాసులలో హాజరు శాతం పెరిగిందనీ, అడ్మీషన్లు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్ ఓదెలు కుమార్, అకడమిక్ కో ఆర్డినేటర్ డా. కె. రాజేంద్రం డా.కె. గణేష్, డా. శామల, డా. కె. మాధవి, కె.ఉమాకిరణ్, వి. కిరణ్ కుమార్, ఎన్. మమత, పి.శ్రీనివాస్ రెడ్డి, ఎల్. రవిందర్, డా.పి. సుష్మ, డా.పి. రవిప్రకాశ్ రావు, డా. ఎన్.శ్రీనివాస్, ప్రశాంత్, రమేష్, శ్రీకాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్, అనూష, డా.పి.స్వప్న, దీనా, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండలంలోని మడిపల్లి, సైదాబాద్ గ్రామాల్లో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. జమ్మికుంట ఆదిత్య-అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, హనుమకొండ శ్రీలక్ష్మీ ్మనరసింహ లూమినస్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఈ శిబిరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు తిరుమల-వెంకటేష్, పుప్పాల రాజారం మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమనే భావనతో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, ప్రముఖ గైనకాలజిస్టులు డాక్టర్ గ్రీష్మ, డాక్టర్ తేజస్విని, డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి కారణంగా మానసిక ఒత్తిడి పెరిగి గుండెపోటు, మెదడు పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ నడక, వ్యాయామం చేయడం, తగినంత మంచినీరు తాగడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. మహిళలు ఆరోగ్య విషయాల్లో మరింత అవగాహనతో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరాల్లో 220 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ పోషకాలు అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14 సెంటర్ల పరిధిలోని 180 గ్రామాల్లో నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, దాదాపు రూ.2 కోట్ల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, ఉప సర్పంచులు కస్తూరి శ్రీనాథ్, ఉష్కేమల్ల తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు అంజిరెడ్డి, అంకుస్, మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, పీఆర్వోలు రఫిక్, దుర్గాప్రసాద్, సంపత్ రెడ్డి, రమేష్, భిక్షపతి, రాజేష్, ఆస్పత్రి సిబ్బంది అనిల్ రావు, శ్రావణ్, రంజిత్, పూజ, సంతోషిని, అనూష, శృతి, భారతి, కృష్ణవేణి, ప్రసన్నతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు “సైబర్ క్రైమ్“ పై అవగాహన సదస్సు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: సురక్ష కా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణఖి అనేది తెలంగాణ పోలీసులు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఆగస్టు నెలలో ప్రారంభించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధవారం స్థానిక జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో జమ్మికుంట యస్.ఐ. రవి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, నకిలీ ట్రేడింగ్ యాప్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని ఎస్సై రవి అన్నారు. ఆగస్టు నెల పొడవునా పాఠశాలలు, కళాశాలలు, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులు, కేంద్ర సంస్థల పేరుతో వీడియో కాల్స్ చేసి భయపెట్టే డిజిటల్ అరెస్ట్ మోసాల గురించి ప్రత్యేక హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేసే నకిలీ ట్రేడింగ్ యాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకవేళ మీరు, మీ పరిచయస్తులు ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, వెంటనే 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. సంఘటన జరిగిన వెంటనే (గోల్డెన్ హవర్) ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన డబ్బులు రికవరీ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్సై రవి తెలిపారు. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు, ఉపాధ్యాయులు రాం.రాజయ్య, కె.రవీందర్ రెడ్డి, యం. శ్రీనివాస్, యం.స్వామి, ప్రభాకర్, ప్రవంతి, జ్యోతి, లక్ష్మి, వనజ, పద్మ, హేమలత, శైలజ, త్రివేణి, వరదరాజు, వైశాలి లతో పాటు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

కౌశిక్ రెడ్డివి శిఖండి రాజకీయాలు..

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో శిఖండి రాజకీయాలు చేస్తున్నాడని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తీవ్రంగా దుయ్యబట్టాడు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. అనునిత్యం వార్తల్లో ఉండడం కోసం చూస్తాడు తప్ప నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని, ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదని వాటిపైన పోరాడడంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఘోరంగా వైఫల్యం చెందాడని సంపత్ రావు ఆరోపించారు. 2021 లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కోట్ల రూపాయలు పెట్టి నాయకులను కొనుగోలు చేసిందని, అదే పంతాను ఇప్పుడు కౌశిక్ రెడ్డి ఎంచుకుంటున్నాడని, కానీ ఆనాడు ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి ఏరకంగా బుద్ధి చెప్పారో కౌశిక్ రెడ్డి మర్చిపోయినట్టున్నడని సంపత్ రావు చురకంటించారు. ఈ మధ్యకాలంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కొన్ని సంస్థలు జరిపిన సర్వేలో కౌశిక్ రెడ్డి (బిఆర్ఎస్ పార్టీ)మూడవ స్థానానికి పడిపోయాడని, ఆ విషయం బిఆర్ఎస్ హైకమాండ్ కు తెలిసిందని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కౌశిక్ రెడ్డికి టికెట్ ఇవ్వడం కూడా కష్టమేనని ఆ విషయం కౌశిక్ రెడ్డికి తెలిసే ఇప్పటి నుండే ప్రత్యామ్నాయ మార్గం ఎన్నుకుంటున్నాడని, అందుకే కాంగ్రెస్ పార్టీ జోలికి వెళ్లడం లేదన్నారు. నియోజకవర్గ ప్రజలను కౌశిక్ రెడ్డి మర్చిపోయాడని ప్రజలు కూడా కౌశిక్ రెడ్డిని మర్చిపోయే రోజులు వస్తున్నాయని తెలిపారు. కౌశిక్ రెడ్డి రాజకీయాలు బంద్ చేసి ప్రజా సమస్యలపై పోరాడాలని సంపత్ రావు హితువు పలికారు. లేదంటే రాబోయే రోజుల్లో కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ ప్రజలు రాజకీయ సమాధి కడతారని సంపత్ రావు హెచ్చరించారు.

రాజేష్ ఠాకూర్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు,అన్నదానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్ జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు, పేదలకు అన్నదానం నిర్వహించారు.సమాజ సేవే లక్ష ్యంగా, పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా ఉంచి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జమ్మికుంటలోని బొమ్మల గుడిలో అన్నపూర్ణ సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప దానం మరొకటి లేదని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒకసారి అయినా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం జమ్మికుంటలోని ఆబాది ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాజేష్ ఠాకూర్ ఎల్లప్పుడూ సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, పార్టీ బలోపేతంతో పాటు పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జమ్మికుంట టౌన్ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, పార్టీ సామాజి కొమురయ్య, రాకేష్ ఠాకూర్,అడువల శ్రీధర్, రాయబారపు సురేష్ , రామంచ రాజేష్, గణేష్ అదులపురం శ్రీనివాస్ , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

సర్పంచ్ తుల మనోహర్ రావు



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త: ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మొట్లపల్లి సర్పంచ్ తుల మనోహర్ రావు అన్నారు గురువారం గ్రామసభ నిర్వహించారు ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లోని వ్యర్థ పదార్థాలను చెత్త బుట్టలోవేసిగ్రామపంచాయతీ ట్రాక్టర్ మీ వాడకు వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీ జీ రాంజీ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ భూములు పంట కుంటలు నిర్మించుకుంటే భూగర్భ జలాలు పెరిగి నీరు సమృద్ధిగా ఉంటుందన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని సూచించారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల కోసం సొంత ఖర్చులతో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. రాబోవు రోజులు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకె మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మల సుమలత సదయ్య, పంచాయతీ కార్యదర్శి మహేందర్ జి పి ఓ కాసర్ల స్వాతి,తదితరులు ఉన్నారు

నషా ముక్త భారత్ సాధనలో యువత భాగస్వాములు కావాలి

పెద్దపల్లి డిగ్రీ కళాశాలలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

విద్యార్థులకు 8 విభాగాల్లో పోటీలు..

విజేతలకు బహుమతుల ప్రదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ శక్తి సామర్థ్యాలను దేశ నిర్మాణానికి మళ్లించినప్పుడే 'వికసిత్ భారత్ !! 2047' కల సాకారమవుతుందని పలువురు అధికారులు, ప్రముఖులు పిలుపునిచ్చారు. మేరా యువ భారత్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'నషా ముక్త యువ వికసిత్ భారత్ 2047" కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వర్ రావు, షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎసఐ ఎం. లావణ్య, ఎసఐ జి. హరి శంకర్, ఎక్సైజ్ ఎసఐ ఎం. శ్రీనివాస్, జిల్లా యువజన అధికారి జి. తిరుపతి రెడ్డి, ఎనఎసఎస్ నోడల్ అధికారి డాక్టర్ మనోహర్, 9వ బెటాలియన్ సుబేదార్ రమేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మత్తు వ్యసనం వ్యక్తిగత జీవితాలనే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని నాశనం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వైపు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నృత్యం, సంగీతం, పెయింటింగ్, వక్తృత్వం, నినాద రచన, నుక్కడ్ నాటక్, స్లామ్ పోయెట్రీ, రీల్, షార్ట్ ఫిల్మ్ వంటి 8 అంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయగా, మొదటి స్థానంలో నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అనంతరం విద్యార్థులందరిచే 'నషా ముక్త భారత' ప్రతిజ్ఞ చేయించారు. రేషేవాణి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 300 మంది వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరుకు సిద్ధం కావాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త: కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొడుతూ 2026 ఆగస్టు 10న తలపెట్టిన "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్ పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ)కి యూనియన్ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని రవీందర్ మండిపడ్డారు. ఈ చర్యల వల్ల కార్మికుల శ్రమ దోపిడీకి గురవుతుందని, పని భారం పెరగడంతో పాటు వేతనాలు, సంక్షేమ సౌకర్యాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన మార్పులు, విద్య, విద్యుత్ రంగాల ప్రైవేటీకరణతో పాటు రైతుల గిట్టుబాటు ధరపై కేంద్రం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. ఈ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ఇచ్చిన పిలుపు మేరకు ఆగస్టు 10న జరిగే జైల్ భరోలో జిల్లాలోని పంచాయతీ కార్మికులు ఏకతాటిపైకి వచ్చి ఐక్య పోరాటాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జంగంపల్లి నరేష్, ఎడెల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి జరుగుతోందని ఆరోపణలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో భారీ అవినీతి జరుగుతోందని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె అధికార పార్టీ ప్రజాప్రతినిధులపై తీవ్ర విమర్శలు చేశారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి ఒక్కో ఇంటికి రూ.లక్ష చొప్పున వసూలు చేస్తున్నారని, ఇల్లు మంజూరు కావాలంటే డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాల పేరుతో పేదల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో మంజూరైన ఇళ్లనే మళ్లీ చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రైవేటు ఇళ్ల నిర్మాణాల విషయంలోనూ ఇబ్బందులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంట్రాక్టుల కేటాయింపుల్లోనూ అక్రమాలు జరుగుతున్నాయని, స్థానిక కాంట్రాక్టర్లకు అన్యాయం చేసి బినామీలకు పనులు అప్పగిస్తున్నారని ఆరోపించారు.రామగుండం కార్పొరేషన్‌లో అవినీతిపై వచ్చిన ఫిర్యాదులపై స్వతంత్ర విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసిన వారిని విమర్శించడం సరికాదని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని గోదావరిఖనిలోని పోచమ్మ తల్లి సాక్షి గా ప్రమాణం చేయాలని సంబంధిత ప్రజాప్రతినిధులకు సుమలత రాజు సవాల్ విసిరారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, లేదంటే బాధితులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

తెలంగాణ తెలుగు భాష సంరక్షణ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గుండు రమణ



జూలపల్లి,ప్రభాతవార్త:తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం పెద్దాపూర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు,కవి రచయిత గుండు రమణయ్య బుధవారం కరీంనగర్ లో జరిగిన సంఘ రాష్ట్ర సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాహితీ రంగంలో విశేష సేవలు అందిస్తున్న సంఘ నూతన రాష్ట్ర కార్యవర్గంలో స్థానం దక్కించుకున్న రమణయ్య తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో అనేక కవితలు,కథలు వ్రాసి తెలంగాణ ప్రజలను చైతన్యం చేయడం జరిగింది.తెలంగాణ భాష పట్ల అభిమానంతో ఎన్నో కార్టూన్లు,ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.గత 36 ఏళ్లుగా కవిగా,రచయితగా,చిత్రకారునిగా,యూట్యూబ్ ద్వారా విభిన్న రీతుల్లో సాహిత్య సేవ చేస్తున్నారు.2025 సంవత్సరానికి గాను తెలంగాణ మెరుపు కథలు కథా సంపుటి వెలువరించినందుకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం(గతంలో పొట్టి శ్రీరాములు)నుండి పదివేల రూపాయలు,ఆర్థిక సహాయం అందుకోవడం జరిగింది.జాతీయ,రాష్ట్ర స్థాయిలో ఎన్నో సంస్థల నుండి అనేక పురస్కారాలు,బిరుదులు అందుకొని పెద్దాపూర్,జూలపల్లి ప్రాంతం గౌరవాన్ని పెంచిన రమణయ్యకు తెలంగాణ తెలుగు బాష సంరక్షణ సంఘంలో చోటు లభించడం పట్ల సాహితీ ప్రియులు, గ్రామ,మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు దాస్యం సేనాధిపతి,బుర్ర మధుసూదన్ రెడ్డి లకు రమణయ్య కృతజ్ఞతలు తెలిపారు.

మెడికల్ పరీక్షల పేరుతో కార్మికులపై ఒత్తిడి వద్దు

ధన్వంతరి ఆస్పత్రిలో వైద్య పరీక్షల బహిష్కరణకు

కార్మిక సంఘాల పిలుపు

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



మెడికల్ పరీక్షల పేరుతో కాంట్రాక్టు కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ వేధింపులకు పాల్పడుతున్న ఎన్టీపీసీ యాజమాన్య వైఖరిని నిరసిస్తూ బుధవారం గేట్ నంబర్-2 వద్ద సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భారీ గేట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగ భద్రతకు భంగం కలిగించే విధంగా మెడికల్ పరీక్షలను ఒత్తిడి సాధనంగా ఉపయోగించడం సరికాదన్నారు. కార్మికుల హక్కులను హరించే చర్యలను వెంటనే నిలిపివేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో ధన్వంతరి ఆస్పత్రిలో నిర్వహిస్తున్న మెడికల్ పరీక్షలను కాంట్రాక్టు కార్మికులంతా బహిష్కరించాలని సంయుక్త కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. కార్మికుల ఐక్యతతోనే కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టగలమని నాయకులు పేర్కొన్నారు.సమావేశంలో నాయకులు నామసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, చిలుక శంకర్, దగ్గుల సత్యం, ఇజ్జిగిరి భూమయ్య, రాధారపు రాజమల్లయ్య, అలేటి శ్రీనివాస్, చింతల సత్యం, పురుషోత్తం తదితర నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యిన్నర మంది కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కోర్టు అనుమతితో 81 కేసుల గంజాయిని కాల్చివేసిన పోలీసులు

అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరిక

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన 81 ఎన్‌డీపీఎస్ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న 40.173 కిలోల ఎండు గంజాయి, 26 గంజాయి మొక్కలను బుధవారం అధికారికంగా ధ్వంసం చేశారు. కోర్టు అనుమతితో పాటు కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లిలోని వెంకటరమణ ఇన్‌సినిరేటర్స్‌లో వీటిని దహనం చేసినట్లు సీపీ తెలిపారు. దహనం చేసిన గంజాయి విలువ సుమారు రూ. 17,09,000 ఉంటుందని ఆయన వివరించారు.సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల విక్రేతలను ఉపేక్షి ంచేది లేదన్నారు. గంజాయి సాగు, సరఫరాదారులపై స్పెషల్ డ్రగ్ కంట్రోల్ టీమ్స్, నార్కోటిక్ విభాగాలు నిరంతరం నిఘా ఉంచాయని తెలిపారు. గంజాయి విక్రయదారులు, వినియోగదారుల సమాచారాన్ని ప్రజలు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను రహస్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. గంజాయికి అలవాటు పడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జైపూర్ ఏసీపీ ఎ. వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఇన్‌స్పెక్టర్ అనిల్, ఎస్ఐ వినీత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు డబ్బులు అడుగుతే 1912 డయల్ చేయండి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



విద్యుత్ సంస్థ నుండి ప్రజలకు అందే సేవలు ఉచితమని, ఏ ఉద్యోగి డబ్బులు అడిగినా 1912 కు డయల్ చేయాలని హుజురాబాద్ ట్రాన్స్ కో డిఈ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో కానీ, పట్టణాలలో గాని, ఫెయిల్ అయిన ట్రాన్స్ఫార్మర్ల రవాణా పూర్తిగా ఉచితం అని అన్నారు. రవాణా, లోడింగ్, అన్ లోడింగ్ పేరుతో ఎలాంటి నగదు చెల్లించవద్దని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే 1912కు ఫిర్యాదు చేయాలన్నారు. విద్యుత్ శాఖ పరిధిలో ఫెయిల్ అయిన అన్ని పంపిణీ ట్రాన్స్ఫార్మర్లు పూర్తిగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోనే, శాఖకు చెందిన అధికారిక వాహనాల ద్వారా రవాణా చేయబడతాయని అన్నారు. ఈ ప్రక్రియలో రవాణా, లోడింగ్ లేదా అన్‌లోడింగ్ పేరుతో ఏ విద్యుత్ వినియోగదారుని నుండి కూడా ఎలాంటి నగదు వసూలు చేయడం లేదని అన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగ ఘటనలు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫిర్యాదు చేయాలి అన్నారు. అందిన ప్రతి ఫిర్యాదును శాఖ అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ శాఖ పారదర్శకమైన, అవినీతి రహిత సేవలందించడానికి కట్టుబడి ఉందని, వినియోగదారుల సహకారమే ఈ లక్ష్య సాధనకు ప్రధాన బలం అన్నారు. అందువల్ల వినియోగదారులందరూ అప్రమత్తంగా ఉండి, అక్రమ వసూళ్లకు పాల్పడే వ్యక్తులను ప్రోత్సహించకుండా వెంటనే ఉన్నతాధికారులకు ఫోన్ చేయాలని అన్నారు.

విద్య రంగానికి టీచర్ రాములు సేవలు ఎనలేనివి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



తను ఉద్యోగం చేసినంత కాలం అంకితభావంతో విద్యార్థులకు బోధన చేసిన ఉత్తమ ఉపాధ్యాయుడు మ్యాక రాములు విద్యా రంగానికి చేసిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో వృత్తి విద్య ఉపాధ్యాయుడుగా పనిచేసి పదవీ విరమణ పొందిన రాములు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సుదీర్ఘకాలం విద్యారంగంలో పని చేసిన రాములు ఉపాధ్యాయ లోకానికి మార్గదర్శకుడని, ఆయన తన విద్యుక్తధర్మం ను శ్రద్ధతో బాధ్యతగా చేశాడని పలువురు వ్యక్తులు కొనియాడారు. ఈ సందర్భంగా రాములు దంపతులను ఉపాధ్యాయులు, విద్యార్థులు, అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. తిరుమల, భీమదేవరపల్లి ఎంఈఓ మారేపల్లి సునీత, పిఆర్టీయు నాయకులు మాధవరావు, భాగ్యరేఖ, వేల్పుల రత్నం, సొల్లు సారయ్య, ఇమ్మడి సంపత్ కుమార్, ఆసియా, అర్చన, మాధవి లత, శ్రీలత, శోభారాణి, మారుతి, ప్రసాద్, స్వామి రావు, నందం రాజు, శారద, కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోల్ బ్లాక్ కేటాయింపుతో పెరగనున్న సింగరేణి ఉత్పత్తి సామర్థం

పెద్దపల్లి, ప్రభాతవార్త:మణుగూరు కోల్ బ్లాక్ కేటాయింపుతో సింగరేణి ఉత్పత్తి సామర్థం మరింత పెరుగుతుందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎమ్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. మణుగూరు పికిఓసి2 డిప్‌సైడ్ బ్లాక్ వేలం ద్వారా సింగరేణికి కేటాయించడం శుభపరిణామమని కొనియాడారు. ఈ నిర్ణయం వల్ల మణుగూరు ప్రాంతంతో పాటు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, కార్మికుల ఉద్యోగ భద్రతకు తిరుగులేకుండా పోతుందన్నారు. బిఎమ్ఎస్ జాతీయ కోల్ సెక్టార్ ఇన్చార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి చొరవతో కార్మికుల నిరంతర ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లామని, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి అనేక సార్లు వినతులు అందించామని గుర్తుచేశారు.సింగరేణి విస్తరణకు పెద్దపీట వేస్తూ కోల్ బ్లాక్ మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం

-- సుదర్శన్ రెడ్డికి ఘన నివాళి

-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, దీంతో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం ఖాయమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ లో బిఆర్ఎస్ నాయకుల విస్తృతస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే నాయకులకు సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు, బూత్ స్థాయి కార్యకలాపాలను పటిష్టం చేసి పార్టీకి మరింత బలమైన పునాది ఏర్పాటు చేయాలని అన్నారు. అడ్డగోలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అవి నిలబెట్టుకోకపోవడంతో ప్రజల్లో తీవ్ర సంతృప్తి నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో పక్క పార్టీ నాయకులతో, ఈటల రాజేందర్ తో ఎవరైనా రహస్యంగా టచ్ లో ఉంటే వారు బయటికి వెళ్లిపోవచ్చని, నిజాయితీగా నిబద్ధతగా పనిచేసే వారికి పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రస్తుతం గులాబీ పార్టీకే మొగ్గు ఉందని, ఇలాంటి సమయంలో డబుల్ గేమ్ ఆడేవారు తమ పద్ధతులు మార్చుకోవాలన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ లో రైతులకు అనేక సమస్యలు ఉన్నాయని, వాటిపై నాయకులు దృష్టి పెట్టి పరిష్కారం కై తనకు తెలుపాలన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న పంటల పరిస్థితి, సాగునీటి కొరత, రైతులకు ఎదురవుతున్న యూరియా సమస్యలపై ఎమ్మెల్యే నాయకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందా, పంటలకు సాగునీరు అందుతున్నదా, ఏయే ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందనే అంశాల పై నాయకులతో వివరంగా చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్న ఏజెంట్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయిలో పకడ్బందీగా పూర్తి చేయడంతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని, ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారి పక్షాన నిలబడాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని ఎమ్మెల్యే పార్టీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు సంగెం ఐలయ్య, కౌన్సిలర్ గందె శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూపునారాయణపేటలో ఆంటీ స్నేక్ మందులు. సర్పంచ్ రమ శ్రీనివాస్

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని రూపునారాయణపేట గ్రామ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా గ్రామంలో ఆంటీ స్నేక్ (పాముకాటు నివారణ) మందులను అందుబాటులో ఉంచామని గ్రామ సర్పంచ్ బొంగోని రమ శ్రీనివాసు తెలిపారు ఈ ప్రజల అవసరాల కోసం ఈ మందులను గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యుడు రమేష్‌కు సర్పంచ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగోని రామ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జీలుక స్వప్న సంతోష్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి రాజకుమార్ పాల్గొన్నారు. వర్షాకాలంలో పాముకాటు ఘటనలు సంభవించే అవకాశం ఉన్నందున గ్రామంలో ముందస్తు జాగ్రత్త చర్యగా ఆంటీ స్నేక్ మందులను అందుబాటులో ఉంచినట్లు వారు తెలిపారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు సూచించారు.

కాంగ్రెస్ నాయకులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ఏమిటి...???

-- బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



పార్టీలకతీతంగా నిజమైన నిరుపేదలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేవలం కాంగ్రెస్ విధేయులకే కేటాయింపు చేయడం ఏమిటని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి కౌన్సిలర్ల నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని అన్నారు. మున్సిపాలిటీ పాలన అవినీతికి అడ్డాగా మారిందని, నిజమైన నిరుపేదలు, అర్హులైన లబ్ధిదారులను పక్కనబెట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లను కేటాయించడం పై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అర్హులైన పేదల హక్కులను కాలరాస్తూ, కేవలం అనర్హులకు అధికార కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్న వారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేశారని ఆరోపించారు. పేద ప్రజలకు చెందాల్సిన ఇళ్లను అన్యాక్రాంతం చేస్తున్న అధికారుల తీరుపై బిజెపి మూస్తూ ఊరుకోదని, త్వరలోనే బాధితులకు మద్దతుగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి సమరశంఖం పూరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, బిజెపి కౌన్సిలర్లు కొలుగురి సుమలత, దామెర అనూష, అనురాగ్, పంజాల మనోజ్, కొండ ప్రశాంతి, మంచికట్ల మురళి, దామర అనురాగ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ డి. రమేష్

ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేని దుకాణాలపై సంయుక్త దాడులు

మూడు పచ్చళ్ల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ డి. రమేష్ హెచ్చరించారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్ ప్రాంతంలో అక్రమంగా పచ్చళ్లను నిల్వ చేసి విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, డి. రమేష్ ఆధ్వర్యంలోని బృందం, పెద్దపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ వి. అంకిత్ రెడ్డితో కలిసి పలు దుకాణాల్లో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా లక్ష్మీనగర్‌లోని పాత రాములు హోమ్ ఫుడ్స్ దుకాణంలో ప్లాస్టిక్ డ్రమ్‌లలో నిల్వ చేసిన సుమారు 100 కిలోల మామిడికాయ పచ్చడి, 100 కిలోల నిమ్మకాయ పచ్చడిని గుర్తించారు. వాటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపించడంతో పాటు దుకాణ యజమానికి నోటీసు జారీ చేశారు. అదే ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వర పికిల్స్ అండ్ హోమ్ ఫుడ్స్ దుకాణంలో చెల్లుబాటు అయ్యే ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేకుండానే పచ్చళ్లను నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అక్కడి నుంచి కూడా పచ్చళ్ల నమూనాలను సేకరించి, వెంటనే ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ పొందాలని యజమానికి నోటీసు జారీ చేశారు. అలాగే గోదావరిఖని అశోక్‌నగర్‌కు చెందిన ప్రకాశ్ వద్ద సుమారు 5 క్వింటాళ్ల పచ్చళ్ల ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేకుండా నిల్వ చేసినట్లు గుర్తించి నమూనాలను సేకరించడంతో పాటు ఒక క్వింటాల్ మామిడికాయ పచ్చడిని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. చట్టబద్ధమైన ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ పొందే వరకు ఎలాంటి ఆహార పదార్థాలను విక్రయించరాదని యజమానికి నోటీసు జారీ చేశారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం సంబంధిత దుకాణాలపై తదుపరి చట్టపరమైన చర్యలను ఫుడ్ సేఫ్టీ శాఖ చేపడుతుందని, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ఆహార పదార్థాలపై సంయుక్త తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ డి. రమేష్ తెలిపారు.



కళ్యాణ లక్ష్మితో ఆడబిడ్డకు భరోసా రైతు భీమాతో అన్నదాతకు అండ

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన కేసీఆర్ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం, అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రాష్ట్ర పరిపాలనను చేపట్టి ఒక ప్రక్క కెసిఆర్ చేసిన అప్పులను తీర్చే క్రమంలో ముందుకెళ్తూనే, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దే బాధ్యతను తీసుకొని ముందుకెళుతుంటే రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబం సిగ్గు లేక విమర్శలకు దిగడాన్ని యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, వారికి ఇప్పటికే బుద్ధి చెప్పినా ఇంకా మార్పు రాలేదని, తెలంగాణలో ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోయే సమయం కొద్ది దూరంలోనే ఉందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.ఈ మేరకు బుధవారం చొప్పదండిలో రైతు బీమా ప్రొసీడింగులను,కళ్యాణ లక్ష్మి 11 మంది లబ్ధిదారులకు చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తీసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్



నిజామాపురం చందు, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, పురం రాజేశం, డైరెక్టర్ కొట్టే చందు, కోలపురి శ్రీకాంత్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, మచ్చ రమేష్, తాసిల్దార్ నవీన్ కుమార్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

కాంగ్రెస్ కార్యకర్తలను కోరిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం కోరారు. ఈ మేరకు బుధవారం చొప్పదండిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానాపురం చందు ల నేతృత్వంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కార్యకర్తలు వారి పనిని సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ నీ బలపరుస్తూ ముందుకు వెళ్తుంటే పదవులు వాటంతట అవే వస్తుంటాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు బలంగా నిలబడాలని, అందుకు ఇప్పటినుండే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనితీరును



ప్రజల్లోకి తీసుకు వెళ్తూ, ప్రజల మద్దతును కూడగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు పొట్టి సునీత అశోక్, కనుమల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, డైరెక్టర్ కొట్టె చందు, గంకిడి కిష్టారెడ్డి గుర్రం రమేష్, కోలపురి శ్రీకాంత్,పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, కళ్యాణపు శ్రీనివాస్, మచ్చ రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు వినతి

చొప్పదండి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో తెలంగాణ వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గౌడ సంఘం, గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాలు అందజేశారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గేట్ కు ఎదురుగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ముందుగా చొప్పదండి ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నీ కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ కే .నాగరాజు లకు కూడా వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనుల్లో భాగంగా పట్టణ సుందరీకరణతో పాటు చారిత్రక ప్రాముఖ్యత ఉన్న తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని, భవిష్యత్ తరాలకు ఆయన చరిత్ర తెలిసేలా



విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్, మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమండ్ల గంగయ్య, యువజన సంఘం అధ్యక్షులు బోడిగే సాయికృష్ణ , నాయకులు ముద్దం తిరుపతి, బోడిగే శ్రీనివాస్, బోడిగే వెంకటేష్, బత్తిని శంకరయ్య, ఆరెల్లి తిరుపతి, యువజన సంఘం సభ్యులు, గౌడ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత

ముస్తాబాద్ ప్రభాతవార్త:



ముస్తాబాద్ ఎస్సై జ్యోతి బుధవారం పెట్రోలింగ్ చేస్తుండగా వెంకట్రావుపల్లె గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను పట్టుకొని పోలీసు స్టేషన్ కు తరలించి టిప్పర్ డ్రైవర్ అయిన బోదాసు సంతోష్ పై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై జ్యోతి తెలిపారు.

విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :

మండలంలోని ముస్కాన్‌పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం టీ షర్టులను పంపిణీ చేశారు.అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వీరారెడ్డి తన సేవాభావాన్ని చాటుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాలలో చదువుతున్న సుమారు 26 మంది విద్యార్థులకు టీ షర్టులను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని వీరారెడ్డి అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు ఆయన సేవాభావాన్ని అభినందించారు.విద్యార్థుల సంక్షేమానికి చేయూతనిస్తున్న దాతలను ఇతరులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయులు బాబు,రమేష్, అంగన్వాడి టీచర్ విజయ,ఏ ఏ పి సీ చైర్ పర్సన్ విజయలక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్ భర్త ఆత్మహత్యా యత్నం

హాస్పిటల్ పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. నారాయణపూర్ గ్రామ సర్పంచ్ భర్త ధీకొండ మధు ఆత్మహత్యా ప్రయత్నానికి పాల్పడ్డారు. గ్రామ సభల నిర్వహణలో ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం, మానసిక వేదనకు గురిచేయడం వల్లే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు తెలుస్తోందని ప్రస్తుతం ధీకొండ మధు కరీంనగర్ లోని ఖివన్ హాస్పిటల్‌ఖిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే ఆసుపత్రికి చేరుకున్నారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న మధును పరామర్శించి,ఆరోగ్యపరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కోసం నిర్వహించే గ్రామ సభల్లో రాజకీయ కక్షలతో ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుడి కుటుంబానికి తాము అండగా ఉంటామని, ఈ ఘటనకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

బీజేపీ నాయకులపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యములో బుధవారం పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడుతూ బీజేపీ నాయకులకు దేశములో మత కలహాలు సృష్టించడం రెచ్చగొట్టడం,తప్పు అభివృద్ధిపై గళం విప్పడం లేదని అన్నారు.జాతీయ జెండా రంగు వేస్తే పాకిస్తాన్ అనడం వీరి దేశ భక్తికి నిదర్శనం అని తెలిపారు.త్రివర్ణ పతాకాన్ని అవమానించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు,మండల అధ్యక్షులపై కేసులు పేట్టి రిమాండ్ కు తరలించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీనీ గాని,కార్యకర్తలను గాని తప్పుడు పదాజాలంతో మాట్లాడితే భౌతిక దాడులు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,ఉపసర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి,ఆరుట్ల మహేష్ రెడ్డి,రంజాన్ నరేష్,సారుగు రాకేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గోవర్ధన్,యరాటి కరుణాకర్,బండి శ్రీకాంత్,చకాలి బాబు,ఎద్దండి మహేష్, ఎన్ ఎస్ యుఐ నాయకులు భాను,సాగరుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగుల ఇబ్బందులు తొలగించేందుకు వర్షపు నీటి మళ్లింపు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని పెద్ద లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారి వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటంతో రోగులు,గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక సర్పంచ్ గన్నారం వసంత నరసయ్య బుధవారం అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.వెంటనే జేసీబీ సహకారంతో రహదారిపై నిల్వ ఉన్న నీటిని ప్రత్యామ్నాయ మార్గంలోకి మళ్లించే చర్యలు చేపట్టారు.దీంతో ఆస్పత్రికి వచ్చే రోగులు,గర్భిణులు,వృద్ధులు సులభంగా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడింది.గ్రామ ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకోవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.వర్షాకాలంలో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్,వార్డు సభ్యులు,యువకులు ఉన్నారు.

ట్రాఫిక్ నియమ నిబంధనాలపై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు . మంగళవారం పట్టణంలోని విద్యానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రహదారి భద్రతపై జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారి మాట్లాడుతూ రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని, మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని తెలిపారు. రహదారిని దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించాలని, ట్రాఫిక్



సిగ్నళ్లను గౌరవించాలని విద్యార్థులకు వివరించారు. అతివేగం, సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, సహాయక మోటారు వాహనముల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం సర్పంచ్

పోతరాజు భారతి

చందుర్తి ,ప్రభాతవార్త:



తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని.పుట్టిన గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించాలని రామన్నపేట సర్పంచ్ పోతరాజు భారతి నగేష్ అన్నారు.చందుర్తి మండలం రామన్నపేట అంగన్వాడి కేంద్రం లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లులు గర్భిణీగా ఉన్నప్పటినుండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే మొదటి ముర్రిపాలు పట్టించాలన్నారు.ముర్రుపాలలో బిడ్డకు జీవితానికి సరిపడా వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందన్నారు. అలాగే చిన్నారుల కు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ అంగన్వాడీ ఉపాధ్యాయులు మంజుల వార్డు సభ్యులు తేజ, మహేష్. శ్రీకాంత్ ఏఎన్ఎం రమ. ఆశా కార్యకర్త జయ శీల తల్లులు. గర్భిణీలు.బాలింతలు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని.పుట్టిన గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించాలని సర్పంచ్ శ్రీహరి అన్నారు. నిజామాబాద్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లులు గర్భిణీగా ఉన్నప్పటినుండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే మొదటి ముర్రుపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలలో బిడ్డకు జీవితానికి సరిపడా వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందన్నారు. అనంతరం బాలామృతం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లంబరాజు, అంగన్వాడీ ఉపాధ్యాయులు బూరుగుపల్లి విజయలక్ష్మి, సింగం శ్యామల , వార్డు సభ్యులు, బాలింతలు,గర్భిణీ లు ఉన్నారు.

మల్కాపూర్ లో తల్లిపాల వారోత్సవం

ముర్రపాలతోనే పిల్లల కు సంపూర్ణ ఆరోగ్యం

సర్పంచ్ మడ్లపల్లి తులసి గంగయ్య

బోయిన్ పల్లి ,(ప్రభాతవార్త)



ముర్రుపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని.పుట్టిన గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించాలని మల్కాపూర్ సర్పంచ్ మడ్లపల్లి తులసి గంగయ్య అన్నారు.బోయిన్ పల్లి మండలం లోని మల్కాపూర్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లులు గర్భిణీగా ఉన్నప్పటినుండి జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.బిడ్డ పుట్టిన వెంటనే మొదటి ముర్రుపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలలో బిడ్డకు జీవితానికి సరిపడా వ్యాధినిరోధకశక్తిని ఇస్తుందన్నారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం బాలామృతం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో,కార్యదర్శి,అంగన్వాడీ ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు, బాలింతలు, గర్భిణీ లు ఉన్నారు.

నెహ్రూ యువ కేంద్రం ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలి

యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి

బోయిన్ పల్లి (ప్రభాత వార్త)



బోయిన్‌పల్లి మండల కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ప్రతి జిల్లాలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తోని నెహ్రూ యువ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున యువజన సంఘాలు ఏర్పాటు చేసి నిరంతరం యువత కోసం చాలా యువజన సంఘాలు పనిచేస్తున్నాయని వారికి గుర్తింపు రావాలంటే నెహ్రూ యువ కేంద్రం తోనే అదే పడుతుందని వారికి ప్రోత్సాహకాలు కల్పించాలంటే ఇలాంటి కేంద్రాలు ప్రతి నూతన జిల్లాలో ఏర్పాటు అయితేనే సాధ్యపడుతుందని అన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నెహ్రూ యువజన కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు యువజన సంఘాల నాయకులు గణేష్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెరుక రాజుకు అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీ సభ్యత్వం

చందుర్తి ,ప్రభాతవార్త :



ప్రముఖ కవి, రచయిత, బహుభాషా అనువాదకుడు, భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ అధికారి డా. పెరుక రాజు కు సాహిత్యం, అనువాదం, నైతిక విలువల పరిరక్షణ, మానవతా సేవా రంగాల్లో చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీ జీవితకాల సభ్యత్వాన్ని బుధవారం ప్రదానం చేసింది. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన డా. పెరుక రాజువ్రాణిజ్యశాఖలో పట్టభద్రులై, ఆంగ్ల సాహిత్యంలో స్నాతకోత్తర పట్టా, డాక్టరేట్‌తో పాటు మూడు గౌరవ డాక్టరేట్‌లను పొందారు. వివిధ భాషల్లో పదమూడు గ్రంథాలను రచించిన ఆయన కవిత్వం, కథా సాహిత్యం, సాహిత్య విమర్శ, అనువాద రంగాల్లో విశిష్ట సేవలందించారు. దేశభక్తి, మానవీయ విలువలు, సామాజిక న్యాయం, జాతీయ సమైక్యత ఆయన రచనల్లో ప్రతిధ్వనించే ప్రధానాంశాలు."మై గిఫ్ట్" స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడిగా విద్య, సేవ, మానవతా కార్యక్రమాల ద్వారా సమాజానికి విశేష సేవలందిస్తున్న డా. పెరుక రాజు "ప్రోత్సాహమే గొప్ప బహుమతి" అనే సందేశంతో ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జెర్నైల్ సింగ్ ఆనంద్, డాక్టర్ పి. రామకృష్ణ ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాజా హెర్మన్ సెకులిచ్ మాట్లాడుతూ సాహిత్యం, నైతిక విలువలు, సాంస్కృతిక సమైక్యత, మానవతా సేవల పట్ల డా.పెరుక రాజు చూపిన జీవితకాల అంకితభావానికి గుర్తింపుగానే ఈ గౌరవాన్ని ప్రదానం చేసినట్లు తెలిపారు. సైనికుడిగా, సాహితీవేత్తగా, మానవతావాదిగా ఆయన అందిస్తున్న సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు.ఈ గౌరవాన్ని అందుకున్న డా. పెరుక రాజు గారు డాక్టర్ జెర్నైల్ సింగ్ ఆనంద్, డాక్టర్ పి. రామకృష్ణ, డాక్టర్ మాజా హెర్మన్ సెకులిచ్, అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, సాహిత్య సేవ, మానవీయ విలువల పరిరక్షణ, సమాజ సేవకు మరింత అంకితభావంతో కొనసాగిస్తానని పేర్కొన్నారు.అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీ జీవితకాల సభ్యత్వం డా. పెరుక రాజు సాహిత్య, నైతిక, మానవతా సేవలకు అంతర్జాతీయ స్థాయిలో లభించిన మరో విశిష్ట గౌరవంగా నిలిచింది.

నేరాలపై అవగాహన..ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాత వార్త కోనరావుపేట:



మండలంలోని మోడల్ స్కూల్‌లో ఎస్సై కె. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంనిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ముఖ్యంగా యువత ఈ మోసాల బారిన పడుతుందని తెలిపారు. ఫోన్ కాల్స్, ఓటిపి లు, లింకులు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల గురించి విద్యార్థులకు వివరించారు.తెలియని నెంబర్ల నుండి వచ్చే కాల్స్ నమ్మవద్దని, బ్యాంక్ వివరాలు, ఓటిపి లు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో వచ్చే బహుమతులు, ఉద్యోగ అవకాశాలు పేరుతో వచ్చే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఎవరైనా సైబర్ నేరాల వల్ల బాధితులు అయితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జోగాపూర్ లో తల్లిపాల వారోత్సవాలు

చందుర్తి , ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మోనిక. రమాదేవి గర్భవతులకు. బాలింతలకు వివరించారు. పుట్టిన పిల్లలకు తప్పకుండా ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సహనాజ్ వైద్య సిబ్బంది పిల్లల తల్లులు పాల్గొన్నారు.

అటెండర్ సేవలు మరువలేనివి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహించిన కర్ధిలాల్ సేవలు మరువలేనివని సర్పంచ్ కుంటెల్లి నాగరాజు అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం జెడ్పి ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన అటెండర్ కర్తిలాలుకు వీడ్కోలు సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసి సర్పంచ్ నాగరాజు మాట్లాడారు.. 26 ఏళ్లుగా ఈ పాఠశాలలో విధులు నిర్వహించి ఎంతోమంది విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పాటుపడ్డారని కొనియాడారు అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవి, వార్డు సభ్యులు రమేష్, విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.